జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 31 జూలై 2026 | సంపుటి : 17 | సంచిక : 06 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయనం సూర్యోదయం: 5:39 । సూర్యాస్తమయం: 6:28 చంద్రోదయం: 7:47 । చంద్రాస్తమయం: 6:51 తిథి: బహుళ విదియ రా. 9:08 వరకు, తదుపరి తదియ నక్షత్రం: ధనిష్ఠ రా. 7:14 వరకు, తదుపరి శతభిషం యోగం: సౌభాగ్యం రా. 12:38 వరకు, తదుపరి శోభ కరణం: తైతిల ఉ. 8:45 వరకు, తదుపరి గరజి రా. 9:08 వరకు, తదుపరి వణిజ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# మెండుగా వానలు.. నిండుగా ప్రాజెక్టులు!

- ఎగువ గోదావరిలోనూ వరద ఉధృతి.. శ్రీరాంసాగర్‌కు భారీ ప్రవాహం
- పోటెత్తిన కడెం, ప్రాణహిత, ఇంద్రావతి
- కడెం గేట్లు ఎత్తివేత.. ఎల్లంపల్లి, మేడిగడ్డ, సమ్మక్క, సీతమ్మసాగర్‌కు భారీ వరద
- నేడు భద్రాచలం వద్ద 10 లక్షల క్యూసెక్కులకు చేరనున్న వరద ప్రవాహం



హైదరాబాద్ /గద్వాల/మంచిర్యాలరూరల్: బిరబిరా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది..గలగలా గోదావరి పరుగులు పెడుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో ఎడతెరపి లేని వర్షాలతో కృష్ణా, గోదావరి నదులు వరదెత్తాయి. శ్రీశైలం ప్రాజెక్టు వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. దీంతో ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. గురువారం ఉదయం 6 గంటలకు జలాశయానికి 30,194 క్యూసెక్కుల వరద రాగా, సాయంత్రం 6 గంటల వరకు 89,240 క్యూసెక్కులకు పెరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయంలో నీటిమట్టం 827.26 అడుగులకు చేరగా నిల్వలు 46.82 టీఎంసీలకు పెరిగాయి. ప్రాజెక్టు నిండాలంటే మరో 168 టీఎంసీల నీరు అవసరం. పశ్చిమ కనుమల్లో విస్తారంగా వర్షాలు కొనసాగుతుండటంతో కృష్ణా ప్రధాన పాయ నుంచి కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ప్రవాహం పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 82,111 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, 1.1లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలుతున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.1 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా, 1.11 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మహారాష్ట్రలోని ఉజ్జయినీ జలాశయానికి 33,803 క్యూసెక్కుల వరద వస్తుండగా, 31,600 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. దీంతో పైమూడు జలాశయాలకు దిగువన తెలంగాణలో ఉన్న జూరాల ప్రాజెక్టుకు 94,733 క్యూసెక్కుల వరద పోటెత్తింది. ప్రాజెక్టు గరిష్ట నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, 7.66 టీఎంసీల నీటిని నిల్వ చేస్తూ 85,421 క్యూసెక్కుల నీటిని 12 గేట్లు, విద్యుత్ కేంద్రం ద్వారా దిగువ వదులుతున్నారు. ఇక కృష్ణా ప్రధాన ఉపనది తుంగభద్రలో నిలకడక వరద కొనసాగుతోంది. కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లోకి 14,922 క్యూసెక్కుల నీరు చేరుతుండగా..గరిష్ట నిల్వ సామర్థ్యం 105.79 టీఎంసీలకుగాను 36.04 టీఎంసీలకు నిల్వలు చేరాయి. జూరాల నుంచి విడుదల చేస్తున్న వరద శ్రీశైలం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో నిల్వలు క్రమంగా పెరుగుతున్నాయి. దిగువన ఉన్న నాగార్జునసాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా ప్రస్తుతం 136.99 టీఎంసీల నిల్వలున్నాయి. మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో ఎగువ గోదావరిలో క్రమంగా వరద పెరుగుతోంది. దిగువ పరీవాహకంలోని ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తారం వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకల్లో వరద ఉధృతమవుతోంది. గోదావరిపై మహారాష్ట్రలో ఉన్న జైక్వాడి ప్రాజెక్టులోకి 33,328 క్యూసెక్కుల వరద చేరుతుండడంతో గరిష్ట సామర్థ్యం 102.73 టీఎంసీలకు గాను 79.79 టీఎంసీలకు నిల్వలు పెరిగాయి. ఉపనది సింగూరులో వరద ప్రారంభం కాకపోవడంతో రాష్ట్రంలోని సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టులకు ఇంకా వరద ప్రారంభం కాలేదు. ఎగువ గోదావరిపై ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 75,432 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో 80.5 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గానూ 21.51 టీఎంసీలకు నిల్వలు చేరాయి. మరో ఉపనది కడెంపై ఉన్న కడెం ప్రాజెక్టుకు 1.44 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో 4.7 టీఎంసీల గరిష్ట సామర్థ్యానికి గాను 1.91 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 16 గేట్లు ఎత్తడం ద్వారా 1.48 లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు.

## ప్రజా పాలన అంటేనే.. అభివృద్ధికి చిరునామా



ఉప్పల్ నియోజకవర్గంలో రూ.76.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పేర్కొన్నారు. గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో అప్పులే చేసిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అప్పులు తీర్చుకుంటూ మరో వైపు అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలోని కాలనీలలో రూ.76.46 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన

## ఫీజు బకాయిలపై బీజేపీ 'లడాయి'

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం చేవెళ్లలోని వివేకానంద, శ్రీచైతన్య కళాశాలల్లో 'ఫీజులు బకాయి--బీజేపీ లడాయి' పేరుతో ఆందోళన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు.




# 'మిడ్‌టౌన్' మహా మోసం




- పర్మిషన్ ఓపెన్ ప్లాట్లకు, ప్రచారం గేటెడ్ కమ్యూనిటీకి !
- హెచ్ఎండీఏ నిబంధనలను పాతాళంలో తొక్కి అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణం
- బ్రోచర్లలో రంగుల మాటలు.. రికార్డుల్లో ఎగ్గొట్టిన మౌలిక సదుపాయాలు
- పాత వివాదాలు కప్పిపుచ్చేందుకు బ్రాండ్ మార్పు.. ప్రచారం 'పద్మావతి' పేరిట, కాగితాల్లో 'ఎఫ్ఎన్ రియాల్టీ'
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

# 'మిడ్‌టౌన్' మహా మోసం..

**పర్మిషన్ ఓపెన్ ప్లాట్లకు, ప్రచారం గేటెడ్ కమ్యూనిటీకి !**
**హెచ్ఎండీఏ నిబంధనలను పాతాళంలో తొక్కి అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణం**
**బ్రోచర్లలో రంగుల మాటలు.. రికార్డుల్లో ఎగ్గొట్టిన మౌలిక సదుపాయాలు**
**పాత వివాదాలు కప్పిపుచ్చేందుకు బ్రాండ్ మార్పు.. ప్రచారం 'పద్మావతి' పేరిట, కాగితాల్లో 'ఎఫ్ఎన్ రియాల్టీ'**
**పట్టించుకోని మున్సిపల్ అధికారులు.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**







**షాద్‌నగర్ జూలై 29 ( ప్రజా జ్యోతి ):**సామాన్య, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను క్యాష్ చేసుకుంటూ రియల్ ఎస్టేట్ మాఫియా ఆడుతున్న సరికొత్త మాయాజాలం బట్టబయలైంది. కాగితాల్లో ఒకరికి అనుమతులు.. బయట ప్రచారంలో ఇంకొకరి పేరు! అధికారులకు చూపించేది ఒకలా.. కస్టమర్ల దగ్గర వసూలు చేసేది మరోలా! నిబంధనలను తుంగలో తొక్కి, హెచ్ఎండీఏ అధికారుల కళ్లుగప్పి షాద్‌నగర్ పరిధిలో సాగుతున్న "మిడ్‌టౌన్" వెంచర్ అక్రమాలపై ప్రత్యేక కథనం

**అనుమతులు ఓపెన్ ప్లాట్లకు.. బిల్డప్ 'గేటెడ్' కమ్యూనిటీగా.**

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ పరిధిలోని సర్వే నంబర్లు 4/ూూ/1/1, 4/ూూ/2, 4/ూూ/1/2, 3/ూ, 3/ూూ, 1ూ, 8/ూూ, 6/జు, 4/ూ, 5/ూూ, 28/2, 6/ూూ1, 5/ూ, 6/ూ, 28/1 లలో సుమారు 14.6 ఎకరాల (59,214.01 చ.మీ) విస్తీర్ణంలో "మిడ్‌టౌన్" పేరిట ఓ వెంచర్‌ను డెవలప్ చేస్తున్నారు. దీనికి హెచ్ఎండీఏ నుండి ూ.ూ. చీశీ. 1053/ఎవీణూ/ూఔణూ/2025 కింద గతేడాది నవంబర్‌లో అనుమతులు తీసుకున్నారు. అయితే, అధికారిక రికార్డుల ప్రకారం ఇది కేవలం ఒక "ఓపెన్ ప్లాట్ల లేఅవుట్" మాత్రమే. కానీ, అమాయక కొనుగోలుదారుల నుండి అదనపు వసూళ్లు చేయడానికి బ్రోచర్లలో మాత్రం దీనిని "ఫుల్లీ కాంపౌండెడ్ గేటెడ్ కమ్యూనిటీ" అని ప్రచారం చేస్తున్నారు. నిజమైన గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు తీసుకుంటే మురుగునీటి శుద్ధి కేంద్రం , ఘన వ్యర్థాల నిర్వహణ లాంటి సదుపాయాలు సొంత ఖర్చుతో నిర్మించాలి. కానీ "ఎఫ్ఎన్ రియాల్టీ" తమ రెరా (=జు=ూ) దరఖాస్తులో వీటన్నింటికీ ప్రమోటర్ 'చీూ' అని స్పష్టంగా పేర్కొన్నారు. అంటే, ప్రభుత్వానికి ఓపెన్ ప్లాట్లు అని చెప్పి పన్నులు, మౌలిక సదుపాయాల ఖర్చులు ఎగ్గొట్టారు. బయట జనం దగ్గర మాత్రం 'గేటెడ్ కమ్యూనిటీ' అని చెప్పి గజానికి అదనపు రేటు దండుకుంటూ పగటి దోపిడీకి పాల్పడుతున్నారు.

**అక్రమంగా కాంపౌండ్ వాల్.. కళ్లప్పగించిన మున్సిపల్ అధికారులు**

హెచ్ఎండీఏ ఇచ్చిన అనుమతి పత్రంలోని నిబంధనలు (జశీఅఏఱశీఅ 7 ఱ 16) చాలా స్పష్టంగా చెబుతున్నాయి.. "పొరుగు భూములకు, రైతులకు రాకపోకల కోసం రోడ్లన్నీ తెరిచి ఉంచాలి, మరియు ఓపెన్ వెంచర్ చుట్టూ ఎలాంటి కాంపౌండ్ వాల్ నిర్మించడానికి వీలు లేదు,

కానీ, "మిడ్‌టౌన్" నిర్వాహకులు దర్జాగా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్టవిరుద్ధంగా భారీ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. పగటిపూట ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు గుడ్డి గుర్రాల్లా వ్యవహరిస్తున్నారు? సామాన్యుడు తన సొంత జాగాలో చిన్న ప్రహరీ గోడ కట్టుకుంటే జేసీబీలతో వాలిపోయే అధికారులు.. ఈ బడా వెంచర్ వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున మామూళ్ల వ్యవహారం నడిచిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

పాత మచ్చ చెరిపేందుకు పేరు మార్పు.. పత్రాల్లో మాత్రం ఎఫ్ఎన్ రియాల్టీ

"సంపద" వెంచర్ మచ్చను కప్పిపుచ్చేందుకు, నిర్వాహకులు దొంగదారిన "శ్రీ పద్మావతి ఎస్టేట్స్" పేరుతో కొత్త బ్రోచర్లు ముద్రించి అమ్ముతున్నారు. పాత లేఅవుట్ మ్యాప్‌లలో 'సంపద' పేరును, గచ్చిబౌలి అడ్రస్‌ను తొలగించడం మర్చిపోయి కస్టమర్లకు ఇస్తున్నారు!

ఇక అసలు విషయానికొస్తే =జు=ూ, ఎవీణూ రికార్డుల్లో చూస్తే అధికారిక ప్రమోటర్ పేరు "ఎఫ్ ఎన్ రియాలిటీ" అని మాత్రమే ఉంది. రేపు పక్క పొలాల రైతులు ఫిర్యాదు చేసి, హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ఈ అక్రమ కాంపౌండ్ వాల్‌ను అధికారులు కూల్చివేస్తే.. ఈ శ్రీ పద్మావతి ఎస్టేట్స్ వారు "మేము కేవలం మార్కెటింగ్ ఏజెన్సీ మాత్రమే" అని చేతులెత్తేస్తారు. అప్పుడు కొనుగోలుదారుల పరిస్థితి అగమ్యగోచరమే.

**తక్షణమే చర్యలు తీసుకోవాలి:**

లక్షలు వెచ్చించి ప్లాట్లు కొనే సామాన్యుల భవిష్యత్తును గాలికి వదిలేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కైన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్న మిడ్‌టౌన్ ప్రమోటర్లపై, వారి అక్రమాలను చూసీచూడనట్లు వదిలేస్తున్న స్థానిక అధికారులపై జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరపాలి. అక్రమంగా నిర్మిస్తున్న ఆ కాంపౌండ్ వాల్‌ను వెంటనే కూల్చివేసి, సామాన్యులను మోసం చేస్తున్న సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆకర్షణీయమైన బ్రోచర్లు చూసి మోసపోకుండా, ప్రభుత్వ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కొనుగోలుదారులు ముందడుగు వేయాలి.

# గణేష్ ఉత్సవాలు సజావుగా సాగేందుకు అధికారులు అంత సమన్వయంతో పని చేయాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**రాజేంద్రనగర్ జోన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై జిహెచ్ఎంసి కార్యాలయంలో సమీక్ష సమావేశం**
**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి)** గణేష్ ఉత్సవాలు సజావుగా సాగేందుకు అధికారులు అంత సమన్వయంతో పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రానున్న గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం జోనల్ కార్యాలయంలో పోలీసు, విద్యుత్, రెవెన్యూ, జలమండలి, జిహెచ్ఎంసి అన్ని ప్రభుత్వ అధికారులతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.
రానున్న వినాయక చవితి ఉత్సవాలు మరియు నిమర్జనం కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు సజావుగా సాగేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు తీసుకునే ప్రాంతాలు సాగే మార్గాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఆదేశించారు నిమర్జనం జరిగే చెరువులు కృత్రిమ కుంటల వద్ద తగినన్ని క్రేన్లు లైటింగ్ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలని పూజించేలా అవగాహన కల్పించాలని కోరారు. మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, జలమండలి తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ జీవో నం,641ను తక్షణమే రద్దు చేయాలి.

**ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఏర్పాటు చేయడం అన్యాయం.**
**డంపింగ్ యార్డ్ వల్ల 40 గ్రామాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది.**



**కొత్తూరు, జులై 30 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే నిలిపివేసి, దాని కోసం జారీ చేసిన జీవో నం. 641ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ ఇంచార్జి అందే బాబన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకులు జి. కిషన్ రెడ్డి ని గురువారం న్యూఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఆందోళనలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ముందుకు సాగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో సుమారు 40 గ్రామాల ప్రజల జీవనోపాధి, వ్యవసాయం, పర్యావరణం, భూగర్భ జలాలు, ప్రజారోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు. ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలపై మరో భారీ డంపింగ్ యార్డ్ మోపడం అన్యాయమని తెలిపారు.చిన్న రైతుల భూములు విలువ కోల్పోవడం, పంటల దిగుబడులు తగ్గిపోవడం, తాగునీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం, గాలి కాలుష్యం పెరగడం వల్ల భవిష్యత్ తరాల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశాలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకునేలా కేంద్ర స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను కేవలం ఒక గ్రామ సమస్యగా కాకుండా, మొత్తం షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా పరిగణించాలని కోరారు.బీజేపీ మొదటి నుంచే సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిలిచిందని, రైతులు మరియు ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ ఇంచార్జి అందే బాబన్న స్పష్టం చేశారు.

# ఆషాఢ మాస బోనాల సందడి.. ఆగస్టు 2న మైసమ్మ, 3న పోచమ్మ తల్లి బోనాలు

**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు -- ఉత్సవాల్లో భారీగా పాల్గొనాలి: చైర్‌పర్సన్ కుడుముల రజిత**



**పరిగి, జూలై 30 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను ఈ ఏడాది ఆగస్టు 2, 3 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ తెలిపారు. ఆగస్టు 2వ తేదీన మైసమ్మ తల్లి బోనాలు, ఆగస్టు 3వ తేదీన పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆమె కోరారు. మహిళలు సంప్రదాయ బోనాలతో, యువత సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. బోనాల సందర్భంగా దేవాలయాల వద్దకు వచ్చే భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వెలుగులు, రహదారి సౌకర్యాలు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు మున్సిపల్ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.పరిగి పట్టణంలో ప్రతి ఏడాది నిర్వహించే బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈసారి కూడా భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించాలని చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ కోరారు.

# ఎత్తిపోతల కు స్వచ్ఛందంగా భూమి



**కొడంగల్ జులై 30 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మక్తల్ నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా గురువారం కోడంగల్ మండలము పెద్ద నందిగామ గ్రామంలో సర్పంచ్ ఆవుటి చన్ బస్ కుమార్ ఆధ్వర్యంలో ఎత్తిపోతల కాలువ కు భూమి కోల్పోతున్న రైతులు తమ భూమిని స్వచ్ఛందంగా ఇవ్వడానికి అంగీకరిస్తూ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయడం జరిగిందని సర్పంచ్ చన్ బస్ తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి రెవెన్యూ ఆర్ఐ రాములు , జి పి ఓ శోభ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ రెడ్డి మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించి తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చి సహకరించిన ప్రతి రైతుకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపిన గ్రామ సర్పంచ్ చన్బస్ కుమార్

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నయీమ్‌కు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పరామర్శ



**పరిగి, జూలై 30 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నయీమ్ వారి తల్లి ఇటీవల మరణించిన నేపథ్యంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గురువారం నయీమ్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. నయీమ్ కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ, జాక్ రవికుమార్, రఘు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**-ఫీజుల బకాయి -బిజెపి లడాయి కార్యక్రమానికి శ్రీకారం**
**-కరపత్రాన్ని విడుదల చేసిన బిజెపి నాయకులు**




**తాండూరు జులై 30 ప్రజా జ్యోతి :-** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజుల బకాయి– బిజెపి లడాయి కరపత్రాన్ని విడుదల చేశారు.గురువారం రోజు తాండూర్ పట్టణంలోని శాలివాహన డిగ్రీ కళాశాల, భాష్యం జూనియర్ కళాశాల విద్యార్థులకు భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయిచరణ్ రెడ్డి భరోసా కల్పించారు. విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని చెప్పారు. అన్ని కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న అర్హులైన ప్రతి విద్యార్థికి రావాల్సిన డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ తాండూరు పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, కౌన్సిలర్లు అంతారం కిరణ్ కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు తాండ్ర నరేష్, బీజేపీ , బీజేవైఎం నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి,మనోహర్ రెడ్డి,శోభన్,శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై బీజేపీ 'లడాయి'

**ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్**




**చేవెళ్ల, జూలై 30 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం చేవెళ్లలోని వివేకానంద, శ్రీచైతన్య కళాశాలల్లో 'ఫీజులు బకాయి--బీజేపీ లడాయి' పేరుతో ఆందోళన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అభినయ్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేటు కళాశాలలు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బిజెపి బీజేవైఎం నిరంతరం పోరాటం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, బీజేవైఎం నాయకులు ఇంద్రసేనారెడ్డి పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బిజెపి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జయశంకర్ గౌడ్, పత్తి సత్యనారాయణ, సామ కృష్ణారెడ్డి గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్ గౌడ్, ఎర్రవల్లి అశోక్ అల్లాడ అభిషేక్ రెడ్డి, పాగా వెంకటేష్ వడ్డే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెరపైకి ఎండ్రిన్ పార్టీ




**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ నిరుద్యోగ యువతను తట్టిలేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి, రాజకీయ హామీల ఉల్లంఘనకు నిరసనగా తెలంగాణ నిరుద్యోగ జేఏసీ, పోలీస్ జేఏసీ నేతలు ఏకమై 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' పేరుతో కొత్త రాజకీయ వేదికను ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్యల సమగ్ర పరిష్కారమే అజెండాగా రూపుదిద్దుకున్న ఈ నిర్ణయం, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ సంచలనాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే ప్రధాన కారణమని నిరుద్యోగ నాయకులు స్పష్టం చేశారు. "మీరు ఒర్లినా, పొర్లుదండాలు పెట్టినా.. ఎండ్రిన్ తాగి బావిలో దూకినా పోలీస్ ఉద్యోగాలు పెంచడం సాధ్యం కాదు" అంటూ సీఎం చేసిన కామెంట్స్ నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిల్చాయి. దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువత ఆవేదనను ఎద్దేవా చేసేలా ఉన్న ఈ వ్యాఖ్యలకు నిరసనగానే, ఆ పదాలనే ప్రత్యర్థులపై వ్యంగ్యాస్త్రంగా మలచి 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ'కి పురుడుపోశారు. ప్రజాస్వామ్యయుతంగా తమ గొంతును చట్టసభలు, రాజకీయ వేదికలపై వినిపించడమే ఈ నూతన వేదిక లక్ష్యమని ప్రతినిధులు వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను కూడా పెట్టారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత గడువులోగా నియామక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన యువత కోసం 20 వేల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్ -3, గ్రూప్-4 నియామక ప్రక్రియను ఎలాంటి చట్టపరమైన అడ్డంకులు లేకుండా పారదర్శకంగా వేగవంతం చేయాని డిమాండ్ చేశారు. పార్టీ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ వద్ద పూ ర్తి చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డ అయిన ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేటలో భారీ ఆవిర్భావ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విప్లవ పోరాటాల ప్రతీక మారోజు వీరన్న స్థూపం వద్ద తెలంగాణ ఎండ్రిన్ పార్టీ అధికారిక లోగోను ఆవిష్కరించి తొలి బహిరంగ సభ ద్వారా తమ బలాన్ని చాటుకోనున్నారు. ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించాల్సిన రాజకీయం మరొకటి ఉంది. జాతీయ స్థాయిలో వెలిసిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా పూర్తి మద్దతు పలికారు. యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టేలా వయోపరిమితిని సడలించాలని కాంగ్రెస్ గళమెత్తి సర్వత్రా ప్రశంసలు అందుకుంది. కానీ, సొంత రాష్ట్రంలో గత 50 రోజులుగా నిరుద్యోగులు రోడ్డెక్కి పోరాడుతున్నా, వారి సమస్యలను పట్టించుకోకపోవడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య హక్కులు మాట్లాడే కాంగ్రెస్, స్థానికంగా నిరుద్యోగుల ఆవేదనను తృణీకరించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శిస్తున్నారుకాక్రోచ్ జనతా పార్టీ బాటలోనే 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' ఆవిర్భవించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఊహించని పెద్ద రాజకీయ తలనొప్పిగా మారింది. నిరుద్యోగుల తిరుగుబాటు కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ఎన్నికల క్షేత్రంలో ఓటు బ్యాంకును శాసించే స్థాయికి చేరితే అది అధికార కాంగ్రెస్‌కు సవాలుగా మారడం ఖాయం. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం మొండివైఖరి వీడి నిరుద్యోగుల సమగ్ర డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో ఈ 'ఎండ్రిన్' ఉద్యమ సెగలు రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# సిటీలో మరో 2 ఫ్లైఓవర్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరవాసులకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించేందుకు జీహెచ్ఎంసీ కీలక ప్రాజెక్టులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముసా రాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు తుది దశకు చేరుకోగా.. వచ్చే నెలలోనే ఇవి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు నెక్లెస్ రోడ్- బేగంపేట్ ఆర్వోబీ, రసూల్‌పురా ఫ్లైఓవర్ వంటి కొత్త ప్రాజెక్టులకు కూడా రంగం సిద్ధమైంది. రూ.600 కోట్లకు పైగా అంచనా వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కీలక ప్రాజెక్టులు పూర్తయితే నగరంలో రద్దీ ప్రాంతాల ప్రయాణం మరింత సులభం కానుంది. హైదరాబాద్ నగరంలో నగరంలోని వాహనదారులకు తీపి కబురు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన కీలక ప్రాజెక్టులు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటికే నగరంలోని చాలా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, కొత్త స్కైవాక్‌లు అందుబాటులోకి రాగా.. రద్దీ ప్రాంతాల్లో రాకపోకలను సులువు చేసేలా నిర్మిస్తున్న రెండు ప్రధాన ప్రాజెక్టులు వచ్చే నెలలోనే అందుబాటులోకి రానున్నాయి. మరో రెండు కొత్త ప్రాజెక్టులు సైతం త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. ఇప్పటికే మూసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ నుంచి సంతోష్‌నగర్ వైపు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకోగా, జీహెచ్ఎంసీ వీటిని ఆగస్టులోనే ప్రారంభించేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. కేవలం రూ.52 కోట్ల వ్యయంతో 6 లేన్లతో 220 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పుతో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ముసారాంబాగ్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. అంబర్‌పేట్ ? మలక్‌పేట్ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అలాగే, చంచల్‌గూడ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సంతోష్‌నగర్ వరకు రూ.620 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న భారీ స్టీల్ బ్రిడ్జి కోసం పాతబస్తీ ప్రజలు ఆరేండ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి సంబంధించి ర్యాంపులు, సైడ్ వాల్స్, విద్యుద్దీకరణ వంటి ఫినిషింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 3.32 కిలోమీటర్ల పొడవు, 85 పిల్లర్లతో రూపుదిద్దుకున్న ఈ స్టీల్ బ్రిడ్జి పూర్తయితే.. సైదాబాద్, సంతోష్‌నగర్, చంచల్‌గూడ, ఐఎస్ సదన్, చంపాపేట్ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరనున్నాయి. నగరంలో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ కొత్తగా మరో రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. రూ.152 కోట్ల వ్యయంతో నెక్లెస్ రోడ్ సంజీవయ్య పార్కు నుంచి బేగంపేట్ వరకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించగా.. దీనికి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ ఆర్వోబీ అందుబాటులోకి వస్తే ట్యాంక్ బండ్ మీదుగా బేగంపేట్ వైపు వెళ్లేవారి ప్రయాణం మరింత సులభం కానుంది. అంతేకాకుండా రసూల్‌పురాలో రూ.48.14 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లేన్ల బయో డైవర్షనల్ ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా ఇప్పటికే పూర్తయిందని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నిర్మించిన ముసారాంబాగ్ ఫ్లైఓవర్‌తో

## మట్టి నమూనా సేకరణపై పాలమాకులలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు శిక్షణ



**రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ హై స్కూల్ లో విద్యార్థులకు గురువారం రాజేంద్రనగర్ సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ సహాయ వ్యవసాయ సంచాలకులు పరమేశ్వరి మట్టి నమూనాలు సేకరించు మరియు పరీక్ష విధానంపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 6,7,8,9,11 తరగతుల విద్యార్థులకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మట్టి నమూనాలను సేకరించు విధానం మరియు దాని ఆవశ్యకత, రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. నమూనా పరీక్ష ఫలితాలను బట్టి ఏ నేలలో ఎఏ పంటలు సాగు చేయవచ్చు మరియు ఎరువులు వాటి మోతాదును ఎలా అంచనా వేయవచ్చు అనేది కూడా ఆధారపడి ఉంటుందని చెప్పారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్వేత, మల్కారం వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మన్న, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియం ల్యాప్‌టాప్‌లను విస్తరించిన డెల్



**హైదరాబాద్, జూలై 30 (ప్రజా జ్యోతి) :** డెల్ టెక్నాలజీస్ భారత దేశంలో ఎక్స్.పీ.ఎస 13, డెల్ 14ఎస్, డెల్ 16ఎస్, ఏలియన్‌వేర్ 15 ల్యాప్‌టాప్‌లను విడుదల చేసినట్లు డెల్ టెక్నాలజీస్ గ్లోబల్ కన్స్యూమర్ అండ్ ఈ-కామర్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ జనరల్ మేనేజర్ క్రిస్ కోగర్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసియా పసిఫిక్, జపాన్ కన్స్యూమర్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ అండ్ జనరల్ మేనేజర్ రాజ్ కుమార్ రిషి, ఇండియా కన్స్యూమర్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ అండ్ జనరల్ మేనేజర్ అనురాగ్ అరోరా లతో కలసి ఆయన మాట్లాడుతూ భారత దేశం కీలక మార్కెట్ అని, భారతీయ వినియోగదారులకు ప్రపంచ స్థాయి టెక్నాలజీ అందిస్తామని తెలిపారు. డెల్ స్టోర్.కామ్, డెల్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, 400 నగరాల రిటైల్ నెట్‌వర్క్ ద్వారా ఉత్పత్తులను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు.

## సంచార పశువైద్య సేవలు వినియోగించుకోండి

**జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా అధికారి (ఈఎంఈ) శ్రీహరి**

**పశు వైద్యశాలను తనిఖీ చేసిన అధికారులు**




**చేవెళ్ల, జూలై 30 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందుబాటులో ఉంచిన 1962 సంచార పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా అధికారి (ఈఎంఈ) శ్రీహరి సూచించారు. గురువారం చేవెళ్లలోని 1962 సంచార పశు వైద్యశాలను సందర్శించి సేవల తీరును పరిశీలించారు. సంచార పశు వైద్యశాల ద్వారా పశువులకు అందుతున్న అత్యవసర చికిత్సలు, వ్యాధి నిర్ధారణ, నివారణ చర్యలు, వాహనంలో ఉన్న వైద్య పరికరాలు, మందుల నిల్వ, రికార్డుల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పశువులకు అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు రైతులు 1962 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే సంచార పశువైద్య బృందం నేరుగా రైతు వద్దకే చేరుకుని ఉచితంగా అవసరమైన వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని పశుసంపదను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంచార పశువైద్యశాల వైద్యురాలు డాక్టర్ మనీషా, పారావెట్ రాజు, పైలట్ మనోహర్ పాల్గొన్నారు.

# ప్రజా పాలన అంటేనే.. అభివృద్ధికి చిరునామా

## ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





**ఉప్పల్,జులై30,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గంలో రూ.76.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పేర్కొన్నారు. గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో అప్పులే చేసిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అప్పులు తీర్చుకుంటూ మరో వైపు అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.

ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలోని కాలనీలలో రూ.76.46 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.ఉప్పల్ నియోజకవర్గంలో మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన పనుల వివరాలు1. రూ. 42 లక్షలతో రామంతాపూర్ చిన్న చెరువు సమీపంలోని భజరంగ్ వ్యాయామశాల వద్ద గ్రౌండ్ ఫ్లోర్ విస్తరణ, బోర్‌వెల్ తవ్వకం పనులు.

2. రూ. 48 లక్షలతో భజరంగ్ వ్యాయామశాల కు ఆధునిక జిమ్ పరికరాల ఏర్పాటు.
3. రూ. 5.80 కోట్లతో ఉప్పల్ భగాయత్ ఫేజ్-1, రోడ్ నెం. 48 నుండి మూసీ నది వరకు వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు.
4. రూ.3 కోట్లతో ఉప్పల్ భగాయత్ రోడ్ నెం. 55లో వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు.
5. రూ.5 కోట్లతో భగాయత్ కమాన్ నుండి రోడ్ నెం. 44 వరకు ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు.
6. రూ.5.80 కోట్లతో ఉప్పల్ భగాయత్ రోడ్ నెం. 44 నుండి నాలా వరకు ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు.
7. రూ. 5.80కోట్లతో రోడ్ నెం. 22లో ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు.
8. రూ.3 కోట్లతో ఉప్పల్ భగాయత్ ఫేజ్-2 రోడ్ నెం. 6లో ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ నిర్మాణ పనులు.
9. రూ.5.50 కోట్లతో ఉప్పల్ భగాయత్ రోడ్ నెం. 48, 22, 55 మరియు ప్రధాన రహదారిపై ఫుట్‌పాత్‌ల అభివృద్ధి పనులు
10. రూ. 4.95 కోట్లతో ఉప్పల్ భగాయత్ లో మల్టీ స్పోర్ట్స్ అరేనా నిర్మాణ పనులు.
11. రూ. 1.12 కోట్లతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీ, గణేష్ నగర్‌లో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతులు పనులు.
12. రూ. 61 లక్షలతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీలో సీసీ రోడ్ల మరమ్మతు పనులు.
13. రూ. 3.20 కోట్లతో ఉప్పల్ ఎక్స్ రోడ్ బస్ స్టాప్‌ను వి.టి. కమాన్ వద్ద ఉప్పల్ బస్ స్టాండ్‌కు తరలించేందుకు అదనపు డ్రైవ్‌వేలు తదితర పనులు.
14. రూ.1.38 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ ఫేజ్--×లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
15. రూ.1.90 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ ఫేజ్--×× (ప్రధాన రహదారులు)లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
16. రూ.1.08 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ ఫేజ్--×× (అంతర్గత రహదారులు)లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు .
17. రూ.1.68 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ ఫేజ్--×××లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు .
18. రూ.90.50 లక్షలతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
19. రూ.93.50 లక్షలతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని రవీందర్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
20. రూ. 1.08 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కుర్మా నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
21. రూ.25 లక్షలతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
22. రూ. 1.37 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సత్య నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
23. రూ.1.98 కోట్లతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సబేరా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
24. రూ. 80 లక్షలతో బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గణేష్ ఆలయం వద్ద రిటైనింగ్ వాల్, స్టీల్ గిర్డర్ వంతెన నిర్మాణ పనులు.
25. బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని గౌడ్స్ శ్మశానవాటికలో రూ.45 లక్షలతో దహన వేదిక, కట్టెల గది, మరుగుదొడ్ల మరమ్మతు పనులు.
26. బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని జహీద్ నగర్‌లో రూ.54 లక్షలతో సీసీ రోడ్ల మరమ్మతు పనులు.
27. బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో రూ.26 లక్షలతో బాబా కిరాణా స్టోర్ నుంచి ప్రమోద్ ప్లాస్టిక్ షాప్ వరకు సీసీ రోడ్డు మరమ్మతు పనులు.
28. బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని విశ్వకర్మ శ్మశానవాటికలో రూ.5 లక్షలతో అభివృద్ధి పనులు.
29. రూ.35 లక్షలతో చిలుకానగర్ డివిజన్ పరిధిలోని బొాడ్రాయి ప్రాంతంలో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతు పనులు.
30. రూ.48 లక్షలతో చిలుకానగర్ డివిజన్ పరిధిలోని న్యూ రామ్‌నగర్ కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతు పనులు.
31. రూ.30 లక్షలతో చిలుకానగర్ డివిజన్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎదురుగా ఉన్న వీధిలో వర్షపు నీటి కాలువ (ాఔ డ్రెయిన్) పునర్నిర్మాణ పనులు.
32. రూ.70 లక్షలతో కుషాయిగూడ డివిజన్ పరిధిలోని కాప్రా నాలాపై జమ్మిగడ్డ వద్ద ఉన్న పాత ఆర్‌ఆర్ కల్వర్టు స్థానంలో ఆర్‌సీసీ రోడ్ క్రాసింగ్ కల్వర్టు నిర్మాణం, బలోపేతం, విస్తరణ పనులు.
33. రూ.60 లక్షలతో కుషాయిగూడ డివిజన్ పరిధిలోని ద్వారకాపురి వద్ద ఉన్న పాత ఆర్‌ఆర్ కల్వర్టు స్థానంలో ఆర్‌సీసీ రోడ్ క్రాసింగ్ కల్వర్టు నిర్మాణం, బలోపేతం, విస్తరణ పనులు.
34. రూ.45 లక్షలతో కుషాయిగూడ పరిధి వాసవి శివనగర్‌లో అంతర్గత వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
35. రూ.1.98 లక్షలతో చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిల్వర్ ఓక్ బంగ్లాల అవుట్‌లెట్ నుంచి చిన్న చర్లపల్లి కల్వర్టు వద్ద నాలా వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు.
36. రూ.1.98 లక్షలతో చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి జెన్ గార్డెన్ పార్కు వరకు తృతీయ వర్షపు నీటి కాలువ పునర్నిర్మాణ పనులు.
37. రూ.47 లక్షలతో చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్‌లో ప్లాట్ నెం.163 (గణేష్ దేవాలయం) నుంచి రైల్ విహార్ కాలనీ వరకు 450 మి.మీ. వ్యాసం గల =జజ చీూ3 పైప్‌లైన్ ఏర్పాటు పనులు.
38. రూ.66 లక్షలతో చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి చెరువు అవుట్‌లెట్ నుంచి సిల్వర్ ఓక్ బంగ్లాల వరకు 600 మి.మీ. వ్యాసం గల =జజ చీూ3 పైప్‌లైన్ ఏర్పాటు పనులు.
39. రూ.35 లక్షలతో చర్లపల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్‌లో హెచ్.నెం.2-3-90/47 నుంచి హెచ్.నెం.2-3-89/62 వరకు మరియు అంతర్గత వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు.
40. వంపుగూడ డివిజన్ పరిధిలోని వంపుగూడ నాలా నుంచి వంపుగూడ గ్రామం, సాకేత్ మిథిలా వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణం -- రూ. 170.00 లక్షలు
41. రూ.2 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని డీఎల్ఆర్ ఎన్‌క్లేవ్ నుంచి కందిగూడ ఎక్స్ రోడ్డు వరకు తృతీయ వర్షపు నీటి కాలువ పునర్నిర్మాణ పనులు.
42. రూ.1.85 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని కల్లు కాంపౌండ్ వద్ద ఉన్న డ్రెయిన్ నుంచి ఎల్లారెడ్డిగూడ ఎక్స్ రోడ్డు వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు.
43. రూ.1.38 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని ఆర్‌కే ఎన్‌క్లేవ్ వద్ద ఉన్న డ్రెయిన్ నుంచి సీడీఎంఏ కాంపౌండ్ గోడ వరకు తృతీయ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు.

44. రూ.1.85 కోట్లతో కాప్రా డివిజన్ పరిధిలోని అశోక్ కాలనీ నాలా నుంచి విజయ హైస్కూల్ వరకు తృతీయ వర్షపు నీటి కాలువ పునర్నిర్మాణ పనులు.

ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ల అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుమన్ శర్మ ఆకస్మిక మరణం

కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,జూలై30,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకుడు సుమన్ శర్మ మరణించాడని వార్తను తెలుసుకొని గురువారం ఉదయం బిజెపి నాయకులతో కలిసి సుమన్ శర్మ నివాసానికి వెళ్లి సుమన్ శర్మ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది, ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశానికి,ధర్మానికి సుమన్ శర్మ చేసిన సేవలను సమాజం ఎల్లవేళలా గుర్తుపెట్టు కుంటుంది అని పేర్కొన్నారు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అన్ని విషయాల్లో అండగా ఉంటాము అని తెలియజేయడం జరిగింది, ఉప్పల్ బిజెపి సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, దేవేందర్ రెడ్డి, కక్కిరేణి హరీష్, వర్కల రాజేంధర్ గౌడ్ పాల్గొన్నారు,

# పేదలకు ఇళ్ల పట్టాల అందించాలి: గ్యార మల్లేష్

దండుమైలారంలోని రిలే నిరాహార దీక్షకు మద్దతు

ప్రభుత్వ భూమిని కాపాడాలన్న బిఎస్పి నాయకులు




**ఇబ్రహీంపట్నం జూలై 30 ప్రజాజ్యోతి:** దండుమైలారం గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలు అందించి, ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని బీఎస్పి జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గుండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఛలో దండుమైలారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం, దండుమైలారం గ్రామంలో గ్రామ కంఠం భూమి భూ కబ్జాదారుల చేతిలో అన్యాక్రాంతమయ్యిందని, గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న గ్రామ ప్రజలకు మద్దతుగా, బీఎస్పీ జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, కార్యవర్గ సభ్యులు చిత్రం కృష్ణ, పలువురు నాయకులు సంఘీభావం తెలుపుతూ, ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనపరచుకొని, గ్రామంలో ఇండ్లు లేని పేదలకు 60 గజాల చొప్పున పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూకబ్జాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ బంగరిళ్ళ మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ యంజల్ ప్రహ్లాద్, నియోజవర్గ కార్యదర్శి చెక్క సతీష్ మహారాజ్, చెరుకూరి కరుణాకర్, గట్టు నరసింహ, పెద్దమొత్తని గణేష్, కొండ్రు కరుణాకర్, పంగ శ్రీశైలం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో అర్హులందరికీ చోటు దక్కాలి

## ఎస్ఐఆర్‌ను బూత్ స్థాయిలో పక్కాగా అమలు చేయాలి

## బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి అత్తాపురం శ్రీనివాస్ గౌడ్





**చేవెళ్ల జూలై 30(ప్రజా జ్యోతి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను బూత్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి అత్తాపురం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు బూత్‌లలో నిర్వహించిన ప్రవాస్ యోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌ఏ నివాసంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేసి, అక్కడే రాత్రి బస చేశారు. అనంతరం బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలతో సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రతి ఇంటిని సంప్రదిస్తూ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత అత్తిలి విట్టల్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మున్సిపల్ కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం నాయకులు బండారు చంద్రశేఖర్‌రెడ్డి, వద్దే గణేష్, జైసింహారెడ్డి, అభిషేక్‌రెడ్డి, వెంకటేష్‌తో పాటు బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడలో మద్యపానం నిషేధానికి తీర్మానం.!



మద్యం అమ్మితే కఠిన చర్యలు: గ్రామ సర్పంచ్ శ్రీవేణి ఇబ్రహీంపట్నం జూలై 30 సాక్ష్యం:ఉప్పరిగూడ గ్రామంలోని ప్రజలు మద్యపానానికి నిసలుగా మారి తమ యొక్క బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని గ్రామ సర్పంచ్ శ్రీవేణి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల పరిదిలోని ఉప్పరిగూడ గ్రామంలో మద్యం అమ్మకాలపై నిషేధం విధించాలని గ్రామసభలో పంచాయతీ పాలకవర్గం తీర్మానించడం జరిగిందని గ్రామ సర్పంచ్ బోసుపల్లి శ్రీవేణి నందకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... గురువారం గ్రామసభలో గ్రామ ప్రజల వినతుల మేరకు బెల్ట్ షాప్ లలో మద్యం అమ్మకాలు జరపవద్దని తీర్మానించడం జరిగిందన్నారు, గ్రామంలోని ప్రజలు మద్యపానానికి బానిసలుగా మారి తమ యొక్క బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో మద్యపానం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామసభలో తీర్మానించడం జరిగిందన్నారు. గ్రామంలో మద్యపానం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు కూడా విధిస్తామన్నారు. అనంతరం బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు జరుపుతున్న వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు.

# మండల స్థాయి సమావేశంలో విద్యుత్ సమస్యలపై మేడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆగ్రహం

**6 నెలలుగా ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఎదురుచూపులు.. ఏఈ అధికారులను నిలదీసిన మేడిపల్లి సర్పంచ్**

**వోల్టేజ్ సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలి.. డీఈతో ఫోన్‌లో మాట్లాడించిన సర్పంచ్**



**మొయినాబాద్, జులై 30 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో మేడిపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు ప్రధాన చర్చగా మారాయి. గ్రామ సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్ ముదిరాజ్ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం కురిసినా గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమావేశంలో తెలిపారు.
గ్రామానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గత ఆరు నెలలుగా విద్యుత్ శాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యుత్ శాఖ ఏఈ శివరామకృష్ణ, హాము నాయక్‌కు పలుమార్లు సమస్యను వివరించినా స్పందన లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు మరింత పెరిగాయని పేర్కొన్నారు. గ్రామంలో తీవ్ర వోల్టేజ్ సమస్యల కారణంగా విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని, రైతుల మోటార్లు సక్రమంగా పనిచేయడం లేదని తెలిపారు.
"మా గ్రామ సమస్యలను మీరు పట్టించుకోకపోతే ఇప్పటికే డీఈని కూడా కలిశాను. అవసరమైతే మరింత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను" అని సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలోనే డీఈకి ఫోన్ చేసి సమస్యను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచనలు చేయగా, గ్రామ ప్రజలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ మండల స్థాయి సమావేశంలో మండల అధికారులు, విద్యుత్ శాఖ ఏఈ శివరామకృష్ణ, హాము నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# 277వ డివిజన్ మహాదేవపురంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జులై 30(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కృషితో, సీఎంసీ స్పెషల్ ఫండ్ ద్వారా రూ. 40 లక్షలు మరియు రూ. 68 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 277వ డివిజన్ పరిధిలోని మహాదేవపురం కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. మహాదేవపురం కాలనీలోని ఎ , డి ఎం డబ్ల్యూ మరియు స్వ్ బ్లాక్‌లతో పాటు ఫేజ్--2 పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన రహదారుల నిర్మాణం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మహాదేవపురం కాలనీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కాలనీ వాసులు, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం 277వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, మహాదేవపురం కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కే. వెంకటరెడ్డి, ప్రసాద్, రాంచందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, దిలీప్, రాజమహేంద్ర, మల్లారెడ్డి, జాంగా రెడ్డి, శివ రెడ్డి, రాంచందర్ (ఎస్ఐ), సంతోష్, రంజిత్, వెంకటేష్, సురేష్, చావా శ్రీనివాస్, వీరయ్య, ప్రభాకర్, అనిల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,




ప్రశాంతి, చర్చి పాస్టర్లు, కాలనీ వాసులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ జులై 30(ప్రజా జ్యోతి )**దసిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధిలోని దూలపల్లి పారిశ్రామికవాడలో జీడిమెట్ల ఐల వద్ద నుంచి దూలపల్లి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణతో పాటు నూతన రోడ్డు నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 2.20 కిలోమీటర్ల పొడవు, 50 ఫీట్ల వెడల్పుతో సుమారు 10.90 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఈ రోడ్డు విస్తరణతో 20 ఫీట్ల రోడ్డు 50 ఫీట్ల రోడ్డుగా విస్తరించడం ద్వారా భారీ వాహనాల ప్రయాణంతో పాటు దూలపల్లి, కొంపల్లి వంటి సమీప ప్రాంతాలవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.
పారిశ్రామికవాడలో రోడ్డు విస్తరణలో భాగంగా 153 కరెంట్ పోల్ షిఫ్టింగ్ పనులతో పాటు రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న 66 చెట్లను ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వేరే ప్రాంతానికి తరలించేందుకు చేపట్టవలసిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా నాలాలపై ఉండే కల్వర్ట్ లను వెంటనే పూర్తి చేయాలి.
దూలపల్లి – జీడిమెట్ల పారిశ్రామిల వాడలను కలుపుతూ చేపట్టే ఈ రోడ్డు నిర్మాణ పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయపరచుకుంటూ నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.
అదేవిధంగా రోడ్డు నిర్మాణ పనులను చక చకా పూర్తి చేసేందుకు పారిశ్రామిక వాడకుండా వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దారి మళ్లింపు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఏఈఈ నరేష్, మాజీ ప్రజా ప్రతినిధులు చింతల దేవేందర్ యాదవ్, సురేష్ రెడ్డి, దప్పు కిరణ్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు వెంకటేష్, మహేష్, మధు, వారాల వినోద్, బర్మా రాజు, బర్మ ప్రవీణ్, బర్మా శ్రీకాంత్, మంత్రి



రఘు, గుర్రాల గోపాల్, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్, ఇస్మాయిల్, శేషా చారి, దూలపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రెసిడెంట్ సాంబశివరావు, జీడిమెట్ల ఐలా ప్రెసిడెంట్ సాయి కిషోర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెర్కుపల్లి గ్రామానికి విద్యుత్ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కే. పురుషోత్తం రెడ్డి**

**నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం**

**విద్యుత్ లైన్ల పరిశీలన చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి**



**నందిగామ, జులై 30(ప్రజాజ్యోతి):** కొందుర్గు మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామంలో దీర్ఘకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందనీ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో గ్రామానికి నూతన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరై ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులు పూర్తయ్యాయనీ కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కే. పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి, విద్యుత్ లైన్లను మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి పరిశీలించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో చాలాకాలంగా ఉన్న లో–వోల్టేజ్ సమస్యకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, విద్యుత్ లైన్ మార్పిడి పనుల వల్ల ఇకపై గ్రామానికి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం ఎమ్మెల్యే ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ యాదయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, మల్లయ్య, శశికుమార్, గుడి కమిటీ చైర్మన్ జీవన్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు కుమార్, వెంకటేష్, శ్రీకాంత్, శ్రీనివాస్తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ, గ్రామ విద్యుత్ సమస్యలను పరిష్కరించి నిరంతరాయ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పార్నంది నర్సింగ్ రావు ని పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల



**ఉప్పల్,జులై30,(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు చిల్కానగర్ సీనియర్ నాయకులు మిత్రులు పార్నంది నర్సింగ్ రావు స్వల్ప అనారోగ్యంతో దమ్మాయి గూడ ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వారిని హాస్పిటల్లో కలిసి వారి ఆరోగ్య క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్స్ యాజమాన్యంతో మాట్లాడి, అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో హాస్పటల్ యాజమాన్యంతో మాట్లాడించి నర్సింగ్ రావు కు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు, అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ నర్సింగ్ రావు, తొందరగా కోలుకుంటారని ఎటువంటి బెంగ పడాల్సిన అవసరం లేదని వారికి ధైర్యం తెలుపుతూ వారికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వారికి అందుబాటులో ఉంటారని తెలిపారు.

# కలెక్టర్ చేతుల మీదుగా వృద్ధుల కోసం 'ప్రణామ్' ప్రారంభం




**హైదరాబాద్, జూలై 30 (ప్రజా జ్యోతి):** వృద్ధులకు వ్యక్తిగత ఆరోగ్య సేవలు అందించేందుకు అస్టర్, కేర్ హాస్పిటల్స్ సంయుక్తంగా 'ప్రణామ్' కార్యక్రమాన్ని ప్రారంభించాయి. హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో జరిగిన కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అల, ఐఏఎస్ ప్రారంభించగా, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నరసింహరాజు దిచ్‌పల్లి పాల్గొన్నారు. కార్యక్రమంలో అస్టర్ డీఎం క్వాలిటీ కేర్(ఇండియా–2) సీఈఓ డా. పవన్ కుమార్, శలభ్ డాంగ్, వైభవ్ జోషి, డా. అమిత్ సింగ్, నీలేశ్ గుప్తా, డా. విన్సీ అశోక్ త్రిభువన్ పాల్గొన్నారు. తెలంగాణలోని అన్ని అస్టర్, కేర్ హాస్పిటల్స్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వృద్ధులకు ప్రాధాన్య వైద్య సేవలు, హెల్ప్‌లైన్, ఫాలోఅప్, హెల్త్ చెకప్‌లు, చైర్ యోగా, వాకింగ్ గ్రూపులు తదితర సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# నూతన సీఐ, ఎస్సైలకు సన్మానం



**చేవెళ్ల, జూలై 30(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ నరేందర్‌రెడ్డి, ఎస్సై కోటీశ్వరరావును తల్లారం గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మీ ప్రసన్న శేఖర్, ఉప సర్పంచ్ మహమ్మద్ నవాజ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రత పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని సూచించారు. నూతన పోలీసు అధికారులు ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విశేష కృషి చేయాలని సర్పంచ్ ఉప సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు ఎండీ అంజాద్, ప్రసాద్, ఉదయం రిపోర్టర్ కె. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపే లక్ష్యం

**నాంచేరి సర్పంచ్ అశోక్**

**జలసిరి పథకంపై రైతులకు అవగాహన**



**చేవెళ్ల, జూలై 30 (ప్రజా జ్యోతి):** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే జలసిరి పథకం లక్ష్యమని నాంచేరి సర్పంచ్ పి. అశోక్ అన్నారు. గురువారం నాంచేరి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జలసిరి అవగాహన సమావేశంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ.. రైతులు, మహిళా సంఘాల సభ్యులకు ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, ఊటకుంటల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇంకుడు గుంతలు నిర్మిస్తే వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకి భూగర్భ జలమట్టం పెరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు జలసిరి పథకాన్ని సద్వినియోగం చేసుకుని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సునీతా రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) గాయత్రి, స్పెషల్ ఆఫీసర్ శంకర్‌లాల్, ఈవో రాజశేఖర్, ఉపసర్పంచ్ పూర్ణచందర్, వార్డు సభ్యులు, సీసీ మనయ్య, కరోబార్ జంగయ్య, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి వెంకటేశ్వరస్వామికి నూతన పల్లకి

గోదాదేవికి రూ.8 లక్షల బంగారు కిరీటం బహూకరణ

వైభవంగా శ్రీ లక్ష్మీ--గోదాదేవి సమేత కల్యాణోత్సవం

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జూలై 30.(ప్రజా జ్యోతి):** చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీలక్ష్మీదేవి, గోదాదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి స్వామి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ దివ్యోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తులు సుమంత్ రెడ్డి--శిరీష దంపతులు నూతనంగా తయారు చేయించిన పల్లకిని ఆలయానికి అందజేశారు. అలాగే అమెరికాకు చెందిన వి.వి. నాగరాజు--శ్రీవాణి దంపతులు గోదాదేవి ఉత్సవ విగ్రహానికి రూ.8 లక్షల విలువైన బంగారు కిరీటాన్ని భక్తిశ్రద్ధలతో బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దాతల నుంచి బంగారు కిరీటాన్ని స్వీకరించి ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, గతంలో కూడా వి.వి. నాగరాజు--శ్రీవాణి దంపతులు స్వామివారికి, శ్రీలక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలకు సుమారు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను సమర్పించారని గుర్తు చేశారు. ఆలయ కమిటీ విజ్ఞప్తి మేరకు గోదాదేవి అమ్మవారికి కూడా రూ.8 లక్షల విలువైన బంగారు కిరీటాన్ని బహూకరించడం అభినందనీయమని కొనియాడారు. హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో ప్రతి భక్తుడు భాగస్వామి కావాలని, ఆలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బానుక నర్మద, ఎమ్మెల్యే మల్లారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి, జంపన్న విద్యావతి, టీంకు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు హర గోపాల్, నారాయణ, లక్ష్మణ్, ఆత్మానంద రెడ్డి, జగన్నాథం, సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ ఐ ఆర్ )లో వివరాలను నమోదు చేసుకున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 30(ప్రజా జ్యోతి )** ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్ )లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ వారి సొంత గ్రామం గాజులరామారం లో ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి సంబంధిత బిఎల్వో (బి ఎల్ ఓ ఖం) అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిస్తూ, ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో సక్రమంగా నింపి, సంబంధిత అధికారులకు అందజేయాలని కోరారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి చేశారు..

# పట్నం రుక్కమ్మకు ఘన నివాళులు

పట్నం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ నేతలు, కార్పొరేషన్ చైర్మన్లు





**చేవెళ్ల జూలై 30(ప్రజా జ్యోతి):** దివంగత పట్నం రుక్కమ్మకు పలువురు రాజకీయ ప్రముఖులు, కార్పొరేషన్ చైర్మన్లు ఘనంగా నివాళులర్పించారు. షాబాద్‌లోని పట్నం కుటుంబ నివాసానికి వెళ్లిన రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మాజీ ఏపీ ఐఆర్ఎస్ అధికారి రమణారెడ్డి, పారిశ్రామికవేత్త ఎంఎస్ఎన్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, యాదవ్ సంఘం కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్నం మహేందర్‌రెడ్డి, సునీతారెడ్డి, నరేందర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రుక్కమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పట్నం రినీష్‌రెడ్డి, హితీష్‌రెడ్డితో మాట్లాడి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మాజీ జడ్పీటీసీ హనుమంత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కరుణం పురుషోత్తం రావు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు రమణారెడ్డి, యాచారం మాజీ జడ్పీటీసీ రమేష్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ వార్షిక తనిఖీ

కమ్యూనిటీ పోలీసింగ్, మహిళల భద్రత, సైబర్ అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష

.ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని అధికారులను ఆదేశిస్తున్న మల్కాజిగిరి డీసీపీ.




**బోయిన్ పల్లి, జూలై 30.(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి డీసీపీ బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించి స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రిసెప్షన్, ఈ-కాప్స్ వ్యవస్థ, దర్యాప్తులో ఉన్న కేసులు, క్రైమ్ ఫైళ్లు, గ్రేవ్ క్రైమ్ ఫైళ్లు, స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లు తదితర అధికారిక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలును సమీక్షించిన డీసీపీ, ప్రజల్లో అవగాహన పెంపొందించే డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ క్యాంపెయిన్లు, సహచరి, మీ సురక్ష, నేను సైతం, సీసీటీవీ ఇన్‌స్టాలేషన్ ఇనిషియేటివ్ వంటి కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. మహిళల భద్రత, ప్రజల భాగస్వామ్యంతో నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, సీసీటీవీ నిఘా వ్యవస్థ విస్తరణలో బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ అధికారులు చేస్తున్న కృషిని డీసీపీ అభినందించారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# సురంగల్ ఫ్రెండ్స్ కాలనీకి తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు.. కౌన్సిలర్ గడ్డం లక్ష్మీ వెంకట్‌రెడ్డి చొరవ

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.. సురంగల్ 13వ వార్డులో పైప్‌లైన్ పనులు పూర్తి

ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే చర్యలు.. కౌన్సిలర్ సేవలకు స్థానికుల ప్రశంసలు

**మొయినాబాద్, జులై 30 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ సురంగల్ 13 వ వార్డులోని ఫ్రెండ్స్ కాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు వార్డు కౌన్సిలర్ గడ్డం లక్ష్మీ వెంకట్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. కాలనీలో జనావాసం పెరిగినప్పటికీ తాగునీటి పైప్‌లైన్ లేకపోవడంతో స్థానికులు చాలాకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రజల సమస్యను గుర్తించిన కౌన్సిలర్ సంబంధిత అధికారులతో మాట్లాడి తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించి పూర్తి చేయించారు. దీంతో కాలనీలోని కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందే పరిస్థితి ఏర్పడింది. ఈ చర్యతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు గణనీయంగా తగ్గనున్నాయి.

ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తమ సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించిన కౌన్సిలర్ గడ్డం లక్ష్మీ వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని, వార్డులోని ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తానని కౌన్సిలర్ గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి తెలిపారు. స్థానికుల



అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని గడ్డం లక్ష్మీ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# వినియోగదారులకు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ప్రయోజనాలు

**హైదరాబాద్, జూలై 30 (ప్రజా జ్యోతి):** ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్-2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వినియోగదారులకు మొత్తం రూ.4,666 కోట్ల ప్రయోజనాలు చెల్లించినట్లు కంపెనీ ఎండీ, సీఈఓ అనూప్ బాగ్చి గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందులో రూ.1,306 కోట్ల డెత్ క్లెయిమ్‌లు, రూ.3,360 కోట్ల మెచ్యూరిటీ, సర్వైవల్ బెనిఫిట్స్ ఉన్నాయన్నారు. ఇదే కాలంలో కంపెనీ పన్ను అనంతర లాభం 27.8 శాతానికి పెరిగి రూ.386 కోట్లకు చేరగా, టర్మ్ ప్లాన్(రిటైల్ ప్రొటెక్షన్) వ్యాపారం 60.4శాతం వృద్ధి చెందిందని తెలిపారు. క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి 99.3శాతంగా నమోదైందని పేర్కొన్నారు. కంపెనీ పేరును 'ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్'గా మార్చే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. వినియోగదారులకు మెరుగైన సేవల కోసం ఏఐ, డిజిటల్ సాంకేతికతలను మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయం పరిసరాలలో లేజర్ లైట్స్ పై నిషేధం

విమానం భద్రతకు ముప్పు కలిగించే లేజర్ లైట్లు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు

హైదరాబాద్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో లేజర్ బీమ్,స్కై బీమ్ లైట్ల వినియోగంపై శంషాబాద్ డిసిపి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం

పాల్గొన్న హైదరాబాద్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, శంషాబాద్ డిసిపి రాజేష్, ఎయిర్పోర్ట్ అధికారులు

**రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి)** విమానం భద్రతకు ముప్పు కలిగించే లేజర్ లైట్లు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ హెచ్చరించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో విమానాలు సురక్షిత రాకపోకు వికాసం కలిగించే లేజర్ బీమ్ లైట్లు,స్కై బీమ్ లైట్లు, సెర్చ్ లైట్లు, మూవింగ్ బీమ్ లైట్లు మరియు ఇతర అధిక తీవ్రత గల కాంతి పరికరాల వినియోగాన్ని నిషేధిస్తూ గురువారం శంషాబాద్ లోని డిసిపి కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పాల్గొని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో సుమారు 70 కన్వెన్షన్ సెంటర్లు, ఫంక్షన్ హాల్స్, బంకిట్ హాల్స్, ఫామ్ హౌస్ ల యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకాశం వైపు ప్రసరించే లేజర్ బీమ్ లైట్లు, స్కై బీమ్ లైట్లు, సెర్చ్ లైట్స్, మూవింగ్ బీమ్ లైట్లు మరియు ఇతర అధిక తీవ్రత గల కాంతి పరికరాలు విమాన నడిపించే పైలెట్ల దృష్టిని మరల్చడంతోపాటు తీవ్ర కాంతి ప్రతి ఫలానా కు కారణమై విమానాల టేకప్, అప్రోచ్ మరియు ల్యాండింగ్ ప్రక్రియలకు అంతరాయం కలిగించి విమాన భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించే అవకాశం ఉందని వివరించారు. ఫంక్షన్ హాల్స్ నిర్వహించే యజమానులు లేజర్ బీమ్ లైట్లు, స్కై బీమ్ లైట్లు, సెర్చ్ లైట్స్, మూవింగ్ బీమ్ లైట్లు ఆకాశం వైపు ప్రసరించే ఇతర అధిక తీవ్రత గల కాంతి పరికరాలను ఎట్టి పరిస్థితులను వినియోగించి అన్నారు. తమ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసే లైటింగ్ వ్యవస్థలు విమానాల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ నిబంధనలో ఈవెంట్ నిర్వాహకులు డెకరేషన్, డీజేలు లైటింగ్, కాంట్రాక్టర్లకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. పోలీస్ శాఖ, విమానయ అధికారులు, సిఐఎస్ఎఫ్, డీజీసీఏ, ఏటీసీ ఆదేశించిన వెంటనే ఇటువంటి కాంతి పరికరాల వినియోగాన్ని నిలిపివేయాలన్నారు. విమాన భద్రత దృష్ట్యా కన్వెన్షన్ హాల్స్, ఫంక్షన్ హాల్స్, బంకిట్ హాల్స్, రిసార్ట్స్, ఫామోజులు, ఈవెంట్ నిర్వాహకులు, డెకరేటర్ డీజేలు, లైటింగ్ కాంటాక్ట్ లందరూ ఈ నిబంధనలు విధిగా పాటించి సురక్షితమైన విమానాల రాకపోకలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు.

నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎయిర్ క్రాఫ్ట్ రూల్స్




1937 లోనే రూల్ 66 డీజీసీఏ సివిల్ ఏవియేషన్ రిక్వైర్మెంట్స్, బిఎన్ఎస్ 2023 లోని సెక్షన్ లో 125, 223, 283 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డిసిపి రాజేష్ ఆదిభట్ల ఏసిపి ప్రదీప్ రెడ్డి, శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్, ఎయిర్పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ఎంపీడీవో రాధా రాణి

డ్వాక్రా భవన నిర్మాణం, అంగన్వాడి కేంద్రం, పింఛన్ల పంపిణీ పరిశీలన



**యాచారం, జులై 30 (ప్రజాజ్యోతి):** పింఛన్ల పంపిణీలో జాప్యం వహించకుండా పింఛనుదారులందరికీ సకాలంలో పింఛన్లు అందించేలా చూడాలని ఎంపీడీవో రాధారాణి చెప్పారు. గున్గల్ లో కొనసాగుతున్న డ్వాక్రా భవన నిర్మాణ పనులను, ఒకటో అంగన్వాడి కేంద్రాన్ని, పింఛన్ల పంపిణీ తీరును మండల అభివృద్ధి అధికారి సందర్శించి పరిశీలించారు. డ్వాక్రా భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులు త్వరితగతిన జరిగేలా చూడాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల అభ్యసన తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి శోభారాణి, ఉపసర్పంచ్ మచ్చ అనిల్ కుమార్, వార్డు సభ్యులు పంతంగి సుగుణమ్మ, పంతంగి మహేష్, కొంగర సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో జలసిరి కార్యక్రమం ప్రారంభం.

## ఇంటింటికి ఇంకుడు గుంతలు,



**షాబాద్ జూలై 30 ( ప్రజాజ్యోతి )** జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామాల్లో నీటి వనరుల సుస్థిర వినియోగాన్ని లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమం పోతుగల్ గ్రామంలో గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, డ్రెయిన్ ఎండ్ ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమం ప్రారంభించడంతో పాటు ప్రతి ఇంటికి పచ్చదనం పెంపొందించేందుకు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి పనులను పరిశీలించారు.

ఈకార్యక్రమానికి చేవెళ్ల డివిజన్ డీఎల్‌పీఓ సతీష్ రెడ్డి, షాబాద్ మండల ఎంపీఓ నాసరయ్య, పోతుగల్ గ్రామ సర్పంచ్ పామేనా నర్సిములు, ఉపసర్పంచ్ శ్రీమతి నేరట్ల సావిత్రి, వార్డు సభ్యుడు నగరకుంట రవి, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు షాబాద్ మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య, గ్రామ పెద్దలు నేరట్ల రాజు, నాగరకుంట మహేందర్, చాకలి మల్లేష్, కేతావత్ సంజు ప్రసాద్తో పాటు యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించడం వల్ల భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని తెలిపారు. గ్రామంలోని డ్రెయినేజీ నీటిని కూడా సక్రమంగా భూమిలోకి మళ్లించడం ద్వారా నీటి నిల్వలు పెరిగి భవిష్యత్తులో తాగునీటి సమస్య తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు.అలాగే పంపిణీ చేసిన మొక్కలను ప్రతి కుటుంబం సంరక్షించి వాటిని పెంచాలని, పచ్చదనం పెంపు ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు గ్రామం మరింత ఆహ్లాదకరంగా మారుతుందని సూచించారు.

గ్రామ సర్పంచ్ పామేనా నర్సిములు మాట్లాడుతూ, జలసిరి కార్యక్రమాన్ని గ్రామస్థుల సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాభివృద్ధి, నీటి సంరక్షణ, పరిశుభ్రత అంశాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలకు జల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, వర్షపు నీటిని ప్రతి ఒక్కరూ ఒడిసిపట్టాలని, భూగర్భ జలాలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు సూచించారు. జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు మరియు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆధైర్య పడకండి అండగా మీకు నేనుంటా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

బీఆర్ఎస్ కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిపై ఆరా -- కుటుంబ సభ్యులకు ధైర్యం



**నందిగామ, జూలై 30(ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొందుర్గు మండలానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గురువారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. రేగడి చిల్కమరి గ్రామానికి చెందిన రాంచెంద్రి శ్రీరామ్, బాలయ్య, రాములు, మల్లేష్తో పాటు పర్వాతపూర్ గ్రామానికి చెందిన విద్యాసాగర్ను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కొందుర్గు మండల సర్పంచులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం

ఎంపీడీవో రాధారాణి

సర్పంచులు, మండల స్థాయి అధికారులతో సమావేశం



**యాచారం, జులై 30 (ప్రజాజ్యోతి):** అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి అధికారులతో నేడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి సర్పంచులు, మండల స్థాయి అధికారుల భాగస్వామ్యంతో ఉన్నతాధికారులు ఆదేశించారని చెప్పారు. సమర్థవంతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు ఈ సమావేశం జరగనున్నట్లు చెప్పారు. మండల స్థాయి అధికారులంతా తమ శాఖలకు సంబంధించిన తాజా పురోగతి నివేదికలు అవసరమైన సమాచారంతో హాజరవ్వాలని కోరారు.. సర్పంచులు, అధికారులు సమయానికి హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నల్సార్ లో అవగాహన








**శామీర్ పేట్,జూలై 30( ప్రజాజ్యోతి)** బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అవగాహన ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం జూలై 30న నిర్వహించే 'వరల్డ్ డే అగైనెస్ట్ ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్' సందర్భంగా, అలాగే బంధిత కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం (బీ ఎల్ ఎస్ ఏ ) అమలై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, ఐజెఎం సంయుక్తంగా రాష్ట్రస్థాయి సదస్సును గురువారం శామీర్ పేట నల్సార్ లో నిర్వహించాయి. బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టి కృషిని మరింత బలోపేతం చేయడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సదస్సులో ప్రభుత్వ అధికారులు, న్యాయ నిపుణులు, పౌరసమాజ సంస్థల ప్రతినిధులు, బంధిత కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన బాధితులు, మీడియా ప్రతినిధులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు. బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలనలో సాధించిన పురోగతిని సమీక్షించడం, అనుభవాలను పంచుకోవడం, బలహీన వర్గాలను దోపిడీ నుంచి రక్షించేందుకు ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించడం ఈ సదస్సు లక్ష్యంగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ ( టీ ఎస్ ఎల్ ఎస్ ఏ) సభ్య కార్యదర్శి చి. పంచాక్షరి, నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కృష్ణ దేవరావు కలిసి 'స్వేచ్ఛా రథం'ను ప్రారంభించారు. ఈ అవగాహన వాహనం తెలంగాణలోని 33 జిల్లాల్లో పర్యటిస్తూ బంధిత కార్మిక వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించడం, గ్రామీణ స్థాయిలో చైతన్యం పెంపొందించడం, ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని నిర్వాహకులు చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమం తెలంగాణ రైజింగ్--2047 విజన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్న "బంధిత కార్మిక వ్యవస్థ, ఆధునిక బానిసత్వానికి తెలంగాణలో స్థానం ఉండకూడదు" అనే సంకల్పానికి అనుగుణంగా రూపొందించబడిందన్నారు. దోపిడీకి గురవుతున్న కార్మికులు భయపడకుండా ముందుకు వచ్చి ప్రభుత్వ సహాయాన్ని పొందేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. 380 మందికి పైగా బంధిత కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన బాధితులు పాల్గొన్న ఈ సదస్సు స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. అనంతరం పలువురు ప్రముఖులు ప్రసంగిస్తూ, బీ ఎల్ ఎస్ ఏ చట్టం సమర్థవంతమైన అమలు, బాధిత కేంద్రిత నివారణ, రక్షణ, పునరావాసం, న్యాయం అందించడంలో ప్రభుత్వం, విద్యాసంస్థలు, పౌరసమాజ సంస్థల సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చి. పంచాక్షరి మాట్లాడుతూ బీ ఎల్ ఎస్ ఏ చట్టం అమలై 50 సంవత్సరాలు గడిచినా బంధిత కార్మిక వ్యవస్థ కొనసాగుతుండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్నారు. మానవ అక్రమ రవాణా, బంధిత కార్మిక వ్యవస్థలు కేవలం చట్టపరమైన సమస్యలు కావని, అవి మానవ గౌరవం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలకు సంబంధించిన అంశాలని తెలిపారు. వీటి నిర్మూలనకు పోలీసు, రెవెన్యూ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖలు, పౌరసమాజ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల సంస్థ గ్రామాల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మొబైల్ లీగల్ అవేర్‌నెస్ వాహనాల ద్వారా బంధిత కార్మిక వ్యవస్థతో పాటు ఇతర న్యాయ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తోందని తెలిపారు. అనంతరం నల్సార్ వైస్ ఛాన్సలర్ శ్రీకృష్ణ దేవరావు మాట్లాడుతూ "బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలనలో తొలి అడుగు ఫిర్యాదు చేయడం అన్నారు. ఆ తర్వాత రక్షణ, విముక్తి, పునరావాసం కొనసాగాలని, జిల్లా విజిలెన్స్ కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని చెప్పారు. రక్షణతో మాత్రమే సరిపోదని, బాధితులకు స్థిరమైన జీవనోపాధి లేకపోతే వారు మళ్లీ దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే పునరావాసం నిరంతర ప్రక్రియ కావాలని, జిల్లా విజిలెన్స్ కమిటీలు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, పౌరసమాజ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, పంచాయతీరాజ్ సంస్థలు, రాష్ట్ర న్యాయ సేవల సంస్థ తదితర భాగస్వాములంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఐజెఎం జాతీయ కార్యక్రమాల డైరెక్టర్ మెర్లిన్ ఫ్రీడా మాట్లాడుతూ "యాభై సంవత్సరాల క్రితం బీ ఎల్ ఎస్ ఏ చట్టం భారత్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, అప్పు పేరుతో ఎవరి స్వేచ్ఛనూ కొనలేరు, అమ్మలేరు, వారసత్వంగా బదిలీ చేయలేరు, నియంత్రించలేరు అని ఆ చట్టం స్పష్టం చేసింది. ప్రతి కార్మికుడు స్వేచ్ఛగా, గౌరవంగా, భద్రంగా జీవించే హక్కు కలిగి ఉన్నాడనే సందేశాన్ని ఇచ్చిందన్నారు. అయినప్పటికీ నేటికీ రాతి గనులు, ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు తదితర రంగాల్లో కార్మికులు దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. అందుకే ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, అవగాహనను కార్యాచరణగా, నిబద్ధతను నిరంతర సమిష్టి ఉద్యమంగా మార్చే ప్రయాణానికి నాంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా 'బంధిత కార్మిక అవగాహన గీతం'ను ఆవిష్కరించారు. ఈ గీతాన్ని గాయకుడు, గేయ రచయిత, తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక, పర్యాటక శాఖ సలహా కమిటీ సభ్యుడు పల్లె నరసింహ ఆలపించారు. బంధిత కార్మిక వ్యవస్థపై ప్రజల్లో అవగాహన పెంచడం, అనుమానాస్పద ఘటనలను గుర్తించి అధికారులకు సమాచారం అందించేలా ప్రోత్సహించడం ఈ గీతం ఉద్దేశ్యం అన్నారు. బాధితులను రక్షించి పునరావాసం కల్పించేందుకు కార్మిక శాఖ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని ఈ గీతం ప్రజలకు పిలుపునిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా 'బీ ఎల్ ఎస్ ఏ చట్టం -- 50 సంవత్సరాలు' పేరుతో రూపొందించిన స్మారక పుస్తకాన్ని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించేందుకు బంధిత కార్మిక హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో అత్యంత హృదయస్పర్శకమైన అంశంగా బంధిత కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన బాధితులు తమ అనుభవాలను పంచుకున్నారు. దోపిడీ, రక్షణ, పునరావాసం, పునర్నిర్మిత జీవిత ప్రయాణాన్ని వివరించిన వారి అనుభవాలు, సమయానికి జోక్యం చేసుకోవడం, దీర్ఘకాలిక సహాయం ఎంతటి మార్పును తీసుకురాగలదో స్పష్టం చేశాయి. అమరగిరి గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు, బంధిత కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి పొందిన పి. లింగమ్మ మాట్లాడుతూ, "నా జీవితంలో ఎక్కడైనా బంధిత కార్మిక వ్యవస్థలో బాధపడుతున్నవారిని, అన్యాయానికి గురవుతున్నవారిని చూస్తే వారికి అండగా నిలుస్తానని, అధికారులు మాకు సహాయం చేశారని తెలిపారు. నేను సైతం పేదలకు తోడుగా ఉంటానని, ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదుర్కొనే ధైర్యం ఉందన్నారు. బంధిత కార్మికులను విముక్తి చేసి వారికి స్వేచ్ఛ కల్పించేందుకు నేను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువెల్లి ప్రతాప్ కల్చరల్ గ్రూప్ బంధిత కార్మిక వ్యవస్థ వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించే నాటికను ప్రదర్శించారు. దోపిడీ నుంచి స్వేచ్ఛ వరకు ఒక బాధితుడి ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ, బంధిత కార్మిక వ్యవస్థ వల్ల కలిగే మానవీయ నష్టాన్ని, దాని నిర్మూలనకు సమిష్టి కృషి అవసరాన్ని ఈ నాటిక తో తెలియజేశారు. బంధిత కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వ వ్యవస్థలు, పౌరసమాజ సంస్థలు, విద్యాసంస్థలు, సమాజం కలిసి పనిచేయాలనే నూతన సంకల్పంతో ఈ రాష్ట్రస్థాయి సదస్సు ముగిసింది. సమన్వయపూర్వక చర్యలు, ప్రజల్లో అవగాహన, బాధితుల నాయకత్వం, సృజనాత్మక ప్రజా చైతన్య కార్యక్రమాలతో బంధిత కార్మిక వ్యవస్థలేని తెలంగాణను నిర్మించగలమని ఈ సదస్సు పునరుద్ఘాటించింది.

# మారేడ్‌పల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన వీరబాబు

.మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కలిశారు.

.ప్రజలకు చేరువై సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించిన



**బోయిన్ పల్లి,జూలై 30.(ప్రజా జ్యోతి):** మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వీరబాబు గురువారం పికెట్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ నూతన సీఐ వీరబాబుకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ చట్టం, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.వరుసగా బోనాల పండుగలు జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుని, శాంతిభద్రతలను పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందుతూ పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని సీఐ వీరబాబు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి: ఎమ్మెల్యే



**అల్వాల్ జూలై 30 ప్రజా జ్యోతి** అల్వాల్ వెంకటాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రయ్య కాలనీ పార్కులో నిర్వహించిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు)తో సమావేశమై ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. గడువు ముగియనున్న నేపథ్యంలో మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హ ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే బీఎల్‌వోలను కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా, సమయానికి ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్, బీఎల్‌ఏలు జనార్ధన్, ప్రకాష్ గౌడ్, అనిల్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతల మయంగా హయత్‌నగర్ బస్టేషన్.. కుదుపులతో ప్రయాణికుల అవస్థలు




**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 30(ప్రజాజ్యోతి)** హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై అత్యంత రద్దీగా ఉండే హయత్‌నగర్ బస్‌స్టేషన్ ప్రాంగణం గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వల్ప వర్షానికే బస్‌స్టేషన్ ఆవరణలో భారీ గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో బస్సుల రాకపోకలు సైతం ఇబ్బందికరంగా మారాయి.ఎల్బీనగర్ వైపు నుంచి విజయవాడ వైపు వెళ్లే జిల్లా బస్సు సర్వీసులతో పాటు, దిల్‌సుఖ్‌నగర్,కోటి, ఉప్పల్ వైపు నుండి వచ్చే సిటీ బస్సు సర్వీసులు హయత్ నగర్ బస్ స్టేషన్ మీదుగా పరిసర ప్రాంతాలకు నిత్యం ఈ బస్‌స్టేషన్ మీదుగానే రాకపోకలు సాగిస్తుంటాయి.అయితే బస్టాండ్ ప్రాంగణంలోని గుంతలపై నుంచి బస్సులు వెళ్లే సమయంలో తీవ్ర కుదుపులు ఏర్పడుతున్నాయి. దీంతో బస్సుల్లో ఉన్న మహిళలు,చిన్నారులు, వృద్ధులు,కొన్ని సమయాల్లో గర్భిణీలు వికలాంగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.వర్షపు నీటితో గుంతలు కనిపించకపోవడంతో బస్సులు ఒక్కసారిగా కుదుపులకు గురవుతున్నాయని, డ్రైవర్లు కూడా అప్రమత్తంగా నడపాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్టాండ్‌లోకి ప్రవేశించే, బయటకు వెళ్లే సమయంలో బస్సులు నెమ్మదిగా ప్రయాణించాల్సి రావడంతో ట్రాఫిక్ అంతరాయం కూడా ఏర్పడుతోంది.ప్రయాణికులు ప్రతిరోజూ వేల సంఖ్యలో రాకపోకలు సాగించే ఈ బస్‌స్టేషన్‌కు శాశ్వత మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాత్కాలిక పూడిక పనులతో సరిపెట్టకుండా, పూర్తిస్థాయిలో శాశ్వత చర్యలు చేపట్టి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల డిమాండ్ హయత్‌నగర్ బస్‌స్టేషన్ ప్రాంగణంలోని గుంతలను వెంటనే పూడ్చి,రహదారిని పునరుద్ధరించి ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించాలని స్థానికులు, ప్రయాణికులు సంబంధిత అధికారులు, టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరుతున్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**శామీర్ పేట్, జూలై 30( ప్రజాజ్యోతి)** మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా వైద్యాధికారి డా. కె. ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం
శామీర్ పేట మండలం అలియాబాద్ మున్సిపల్ తుర్కపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర వసతి గృహం)ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ అధికారి నిర్వహిస్తున్న ఆరోగ్య రికార్డులు, మందుల లభ్యత, వంటశాల (కిచెన్), వసతి గృహంలోని పారిశుద్ధ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించిన డా. కె. ఆనంద్, వంటకు ఉపయోగిస్తున్న కూరగాయల నాణ్యత, నిల్వ విధానం, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం తాజాగా, పోషక విలువలతో కూడినదిగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులకు అందించాల్సిన గుడ్ల (ఎగ్స్) నిల్వ పూర్తిగా లేకపోవడం గమనించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన పోషకాహారం ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహం సామర్థ్యం 783 మంది కాగా, ప్రస్తుతం 679 మంది విద్యార్థులు నివాసం ఉంటున్నట్లు పరిశీలనలో వెల్లడైంది. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నిల్వ విధానం, హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అదనంగా, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంటూ, అవసరమైతే ఆర్‌బీఎస్‌కే వైద్య బృందాలను వసతి గృహానికి పంపించి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, విద్యార్థులను సమీపంలోని తుర్కపల్లి/శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యాధికారి ఆదేశించారు.

# కల్వకుర్తి నియోజకవర్గానికి రూ. 1500 కోట్లు నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నాం

**మౌలిక వసతులతో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుడతాం**

**అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి**

**తలకొండపల్లి మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**తలకొండపల్లి,జూలై 30(ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యలను విడతల వారీగా పరిష్కరించి,ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు.గురువారం తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి వై.వి.రామ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మండల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ప్రసంగించారు.అంతకుముందు 16 అంశాలపై సమీక్ష
సమావేశంలో వ్యవసాయం,వికసిత్ భారత్ హామీ ఉపాధి జీవనోపాధి మిషన్ గ్రామీణ,విద్య,వైద్యం,పశుసంవర్ధక శాఖ,విద్యుత్,గ్రామీణ మంచినీటి సరఫరా,పంచాయతీ రాజ్,సమీకృత శిశు అభివృద్ధి పథకం,ఇందిరా క్రాంతి పథం,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం,సంక్షేమం,రెవెన్యూ తదితర 16 ప్రధాన అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది.ప్రతి శాఖాధికారి తమ శాఖ పనితీరు నివేదికను సర్వసభ సమావేశంలో సమర్పించారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా గ్రామాల అనుసంధానం రోడ్ల నిర్మాణం,సిసి రోడ్ల నిర్మాణం,అండర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం,విద్యుత్తు సమస్యలు,మంచినీటి సరఫరాలో అంతరాయం,మంచినీటి ట్యాంకులు, వెటర్నిటీ డాక్టర్ల సదుపాయాన్ని,వివో బిల్డింగ్ లో నిర్మించాలని వంటి తదితర సమస్యలను ఎదుర్కొంటున్నట్లు అధికారులకు సర్పంచులు వివరించారు.జూలపల్లి నుండి రాంపూర్,గట్టు ఇప్పలపల్లి వరకు ఉన్న బీటీ రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని సర్పంచ్ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు జూలపల్లి నుండి తలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయం వరకు పాదయాత్రతో తరలివచ్చి ఎమ్మెల్యేకు బీటీ రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందించారు.పై సమస్యలన్నిటిని సావధానంగా విన్న ఎమ్మెల్యే విడతల వారీగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో ఇదివరకే కల్వకుర్తి కి1500 కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి,ప్రత్యేక కార్యచరణ చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ప్రజలకు అవసరమైన తక్షణ మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యమిస్తామన్నారు.రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతామని స్పష్టం చేశారు.గ్రామాల అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమీక్ష సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాల అమలులో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు.గ్రామాలలో సిమెంట్ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్ స్తంభాల ఏర్పాటు,విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.తాగునీరు,పారిశుద్ధ్యం,వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అమన్‌గల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు యాట గీత నరసింహ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.సీతారావమ్మ,తహాసిల్దార్ కే.రమేష్ కుమార్,ఏఓ రేణుక చక్రవర్తి,ఎపిఓ కృష్ణయ్య,మండల విద్యాధికారి చాంప్లా నాయక్,వైద్యాధికారి డా.స్నేహ,పశుసంవర్ధక శాఖాధికారి డా.విజయ్,ఏఈ విజయ్ కుమార్,గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు ప్రణీత్,చంద్రమోహన్,పంచాయతీ రాజ్ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ పరమేశ్,సమీకృత శిశు అభివృద్ధి పథకం పర్యవేక్షకురాలు బాలామణి,ఏపిఎం రామస్వామి,ఎస్ఓ రేణుక,ఏంపిఓ లక్ష్మపతి నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికుల సంక్షేమమే లక్ష్యం: సైబరాబాద్

## - సైబర్ నేరాలు, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**శేరిలింగంపల్లి, జూలై 30 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్,తెలంగాణ కార్మిక శాఖ సమన్వయంతో రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ శశి టవర్ వద్ద గురువారం నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం,లేబర్ కార్డుల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నిర్మాణ కార్మికులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం,సామాజిక భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హత కలిగిన కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లేబర్ కార్డు ద్వారా ప్రమాద బీమా, ఆరోగ్య సేవలు,పిల్లల విద్యా సహాయం, ప్రసూతి ప్రయోజనాలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు.కార్మికులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ప్రభుత్వ శాఖలతో అనుసంధానమై సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు.అదేవిధంగా, పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, బ్యాంక్ కేవైసీ పేరుతో వచ్చే సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటిపి లు,బ్యాంక్ ఖాతా వివరాలు,వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112కు సమాచారం అందించాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు.యువతతో పాటు కార్మికులు కూడా సే నో టు డ్రగ్స్ అనే సందేశాన్ని జీవితంలో ఆచరించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీపీ కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో సమాజం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్, శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, కార్మిక శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు,నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం అర్హులైన నిర్మాణ కార్మికులకు సైబరాబాద్ సీపీ లేబర్ కార్డులను పంపిణీ చేశారు.

# పౌర హక్కులపై అవగాహన కలగి ఉండాలి

**నల్లవెల్లిలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**



**యాచారం, జులై 30 (ప్రజాజ్యోతి):** పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అధికారులు చెప్పారు. మండల పరిధిలోని నల్లవెల్లిలో
రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కుల వివక్ష, అంటరానితనాన్ని రూపుమాపేందుకే పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. రాజ్యాంగం పౌరులందరికీ హక్కులు కల్పించిందని వివక్ష ప్రదర్శిస్తే చట్ట రీత్యా నేరం అన్నారం. ఎక్కడా అంటరానితనం లేకుండా అందరూ సమానత్వంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, ఎస్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

# రుక్కమ్మ చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న కిషన్ రెడ్డి




**షాబాద్ జులై 30 (ప్రజాజ్యోతి )** రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి లు మాజీ ఏపీ ఐఆర్ఎస్ అధికారి రమణారెడ్డి, పారిశ్రామిక వేత్త ఎంఎస్ఎన్ రెడ్డి లతో కలిసి రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్నం మహేందర్ రెడ్డి, పట్నం సునీత రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి ,పట్నం అవినాష్ రెడ్డి లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమే పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ధారూర్ మాజీ జడ్పీ టీసీ హన్మంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కరుణం పురుషోత్తం రావు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు రమణారెడ్డి, యాచారం మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్, ధరూర్ మాజీ జెడ్పిటిసి హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పండుగలను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్ పేట్, జూలై 30( ప్రజాజ్యోతి)** పండుగలను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తెలిపారు. శామీర్ పేట మండలం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని తుర్కపల్లి తండాలో 1వ వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో తీజ్ పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏ పండుగ జరుపుకున్న సాంప్రదాయబద్ధంగా జరుపు కొంటే అందులో ఎంతో ఆనందం, సంతోషం ఉంటుందని తెలిపారు. తండావాసులు ఎంతో ఉత్సాహంగా తీజ్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్లు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# శాంతినగర్‌లో రోడ్డు ఆక్రమణలపై ఉక్కుపాదం

**మున్సిపల్--పోలీస్ సంయుక్త చర్యలు.. అక్రమ దుకాణాల తొలగింపు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యల హెచ్చరిక**





**పరిగి, జూలై 30 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలనీ నుంచి తుమ్మల్ గడ్డ వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డు ఆక్రమణలకు పాల్పడిన దుకాణాలపై మున్సిపల్ యంత్రాంగం గురువారం ఉక్కుపాదం మోపింది. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన దుకాణాలను మున్సిపల్ అధికారులు, పోలీసు శాఖ సంయుక్తంగా చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో తొలగించారు.ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆక్రమణలపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత, మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్, టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.దఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్ఐ మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరించారు.
మున్సిపల్ లైసెన్స్ లేకుండా అనధికారికంగా వ్యాపారాలు నిర్వహించడం లేదా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం వంటి చర్యలను సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ముందస్తు నోటీసులు జారీ చేసిన అనంతరం టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కంప్యూటర్ ఆపరేటర్ తీరుపై బషీరాబాద్ సర్పంచ్‌ల ఆగ్రహం

**బషీరాబాద్ జులై 30 ప్రజా జ్యోతి** పనుల్లో జాప్యం, ఫోన్లకు స్పందించడం లేదంటూ ఫిర్యాదు.. చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు వినతి బషీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ వ్యవహార శైలిపై మండలంలోని పలువురు సర్పంచ్‌లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన నిర్లక్ష్య వైఖరి కారణంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆరోపిస్తూ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ విజయ్ కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, కంప్యూటర్ ఆపరేటర్ తనకు అనుకూలమైన సమయాల్లో మాత్రమే కార్యాలయానికి వస్తున్నారని, దీంతో గ్రామపంచాయతీలకు సంబంధించిన అనేక అత్యవసర పనులు పెండింగ్‌లో పడుతున్నాయని ఆరోపించారు. అత్యవసర అవసరాల కోసం పలుమార్లు ఫోన్ చేసినా కాల్స్‌కు స్పందించడం లేదని తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని, “నాకు సమయం ఉన్నప్పుడు చేస్తా” అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్‌లు ఆరోపించారు. పనుల పురోగతి గురించి అడిగితే సర్పంచ్‌లతో అనుచితంగా మాట్లాడుతున్నారని కూడా పేర్కొన్నారు. ఆయన తీరుతో గ్రామాల్లో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు, లబ్ధిదారులకు బిల్లులు అందక ఇబ్బందులుఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే విధుల నుంచి తొలగించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మండలంలోని అన్ని గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి,( రాజు పటేల్) సర్పంచులు నవీన్ రెడ్డి, పాండురంగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బసప్ప, జైపాల్ రెడ్డి, కృష్ణ, ఉపసర్పంచ్ కాశీం పాషా, వడ్డే శ్రీను, రంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీను, శ్రీను, ,వెంకట్ రెడ్డి సాయి రెడ్డి, గోపాల్ రెడ్డి




# ఆగస్టు 3లోపు 100 శాతం ఓటర్ డిజిటలైజేషన్ లక్ష్యం

**- కలెక్టర్ దీపక్ తివారీ**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 30( ప్రజా జ్యోతి):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. గురువారం ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మొత్తం 10,17,671 ఓటర్లలో ఇప్పటివరకు 7,96,005 మందికి డిజిటలైజేషన్ పూర్తి చేసి, 83 శాతం పురోగతి సాధించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా 1,13,092 మందిని ఏఎస్‌డీ (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్, డూప్లికేట్) ఓటర్లుగా గుర్తించామని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆగస్టు 3లోపు ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేసి, 100 శాతం డిజిటలైజేషన్ సాధించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ఏఎస్‌డీ జాబితాలను ప్రదర్శించినట్లు తెలిపారు. వీటిపై రాజకీయ పార్టీ ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు దృష్టి సారించి అవసరమైన మార్పులు, చేర్పులకు సహకరించాలని కోరారు. ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు కొనసాగుతున్నాయని, 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న చోట అదనపు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటు హక్కు అత్యంత ముఖ్యమని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యేలా రాజకీయ పార్టీలు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, డిఆర్ఓ స్వర్ణలత, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేనందు వల్ల నకిలీ డిఏపి ఎరువులను అమాయక రైతులకు అమ్ముతున్న ఫర్టిలైజర్ షాప్ యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**,కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్**

**యాలాల్ జులై 30 ప్రజా జ్యోతి** ఈ రోజు కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ఆధ్వర్యంలో ఒక ప్రకటన జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ యాలాల్ మండలం లో ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు యూరియా,డిఏపి రైతులకు,నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను పూర్తిగా మోసం చేసి దోపిడీ గురి చేస్తున్నారు అని అన్నారు.ఫర్టిలైజర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధరకు యూరియా,డిఏపి అమ్మాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే వ్యవసాయ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ గారు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ జూరా అమ్ముతున్నా ఫర్టిలైజర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం యూరియా కోసం రైతులందరూ ప్రభుత్వం పెట్టిన యాప్ ద్వారా స్మార్ట్‌ఫోన్లో బుక్ చేసుకోవాలని నిబంధన పెట్టించడం జరిగింది.ఈ యొక్క యాప్ పూర్తిగా రద్దు చేయాలని పేద రైతులు అనేక మందికి స్మార్ట్ ఫోన్ లేక యూరియా బుక్ చేయక తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం గతంలో ఏదైతే యూరియా డి ఏ పి ఎరువులను మండల స్థాయిలలో పంపిణీ చేసిందో అదే విధంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ అధికారులు రైతుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఫర్టిలైజర్ యాజమాన్యాలపై చర్య తీసుకోకపోతే వికారాబాద్ జిల్లాలోని రైతులందరికీ కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు



# స్పందించిన మున్సిపల్ చైర్మన్

**అండర్ డ్రైనేజీ, నిల్వ మురుగు నీటి సమస్యకు తక్షణ పరిష్కారం**

కొడంగల్ మున్సిపాలిటీ 2వ వార్డు తెలంగ్ వీధిలో అండర్ డ్రైనేజీ పనుల జాప్యంతో నెలకొన్న సమస్యపై మున్సిపల్ చైర్మన్ నందరం ప్రశాంత్ గుప్త వెంటనే స్పందించారు. విషయం తెలుసుకున్న వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులను, కాంట్రాక్టర్‌ను సంఘటన స్థలానికి పంపించి పనులను వేగవంతం చేయించారు. యంత్రాలతో మురుగు నీరు తొలగించి, నిలిచిపోయిన నీటిని నిలవనివ్వకుండా చెయ్యడంతో కాలనీవాసులకు ఊపిరి పీల్చుకున్నారు మరియు అతి తొందరలోనే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. సమస్యను వెంటనే పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్ నందరం ప్రశాంత్ గుప్త కి స్థానిక ప్రజలు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చైర్మన్ చూపుతున్న చొరవ అభినందనీయమని కాలనీవాసులు పేర్కొన్నారు.



# స్థానికులతో కలిసి తాగునీటి సమస్యలపై హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి ఏఈ సమీక్ష



**అల్వాల్, జూలై 30 ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్ సూర్య నగర్ ప్రాంతంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ( హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) ఏఈ సూరి ఆధ్వర్యంలో గురువారం స్థానికంగా పరిశీలన నిర్వహించారు. (హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి)ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికుల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ఏఈ సూరి హామీ ఇచ్చారు. ప్రజలకు తాగునీరు, మురుగునీటి సేవలను అందించే ప్రభుత్వ సంస్థ.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రతినిధులు నీటి సరఫరాలో అంతరాయం, పైప్‌లైన్ మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలు తదితర అంశాలను ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి అధికారులు, స్థానికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి శ్రీనివాస్ గౌడ్, భాగ్యలక్ష్మి, రంగ, సీహెచ్. లక్ష్మణ్, సంపత్ , శేఖర్, భాస్కర్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# తాటికుంట మైసమ్మ పూజలు పునః ప్రారంభించాలి

**సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్**

**సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి అందజేత**

**యాచారం, జులై 30 (ప్రజాజ్యోతి):** తాటికుంట మైసమ్మ పూజలు పునః ప్రారంభించారని కోరుతూ తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే.. డీఎఫ్ఏతో చర్చిస్తామని చెప్పారు. ఇకనుండి గ్రామ ప్రజలు, భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తుల తరపున ఎమ్మెల్యేకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన తోట రూపేందర్ రెడ్డి



**మల్కాజ్‌గిరి, జూలై 30: ప్రజా జ్యోతి** కౌకూర్‌కు చెందిన తోట రూపేందర్ రెడ్డి ఈరోజు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, రాజు యాదవ్, శ్రీధర్ గౌడ్, సురేష్, జనార్దన్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో అండర్ డ్రైనేజీ తో ఎక్కడికక్కడ మురుగు నీరు

కొడంగల్ జులై 30 ప్రజా జ్యోతి న్యూస్ :కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డులోని. తెలంగాణ వాడిలో. అండర్ డ్రైనేజీ పనులు స్టార్ట్ చేయడంతో. మురుగునీరు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడం జరిగింది దీంతో మురుగునీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని మురుగునీరు నిల్వ కారణంగా ప్రజలకు రోగాలు సంభవించే ప్రమాదం ఉన్నది కాబట్టి ము రుగు నీటి నిల్వను తొలగించేందుకు మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కొడంగల్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలోలిమాజీ కౌన్సిలర్ ఆర్ మధుసూదన్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు , బండి గోపాల్. తాంద్ర గౌరీ శంకర్. చింతకాయల సాయిలు హోటల్ చిన్న, తాంద్ర శ్రీను, దుద్యాల శీను, చింతకాయల శ్రీను , హరిఫ్, కంసాన్పల్లి కిష్టప్ప , కురుమయ్య , తాటి శీను తాటి అనంతయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## 21 ఏళ్ల లిమిట్ పై పెరుగుతున్న మద్దతు

**హైదరాబాద్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో వయోపరిమితి అంశం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసేందుకు ప్రస్తుతమున్న కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త సంచలనాన్ని రేపింది. ఈ అంశంపై తెలంగాణ అసెంబ్లీలో త్వరలోనే ఒక అధికారిక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఆయన స్పష్టం చేశారు. నేటి యువతలో ఆలోచనా పరిపక్వత పెరిగిందని, దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న యువత చట్టసభల్లో తమ వాయిస్‌ను బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నది రేవంత్ రెడ్డి ప్రధాన వాదన.ఈ ప్రతిపాదనకు పార్టీల సరిహద్దులు దాటి మద్దతు లభించడం విశేషం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రేవంత్ రెడ్డి ఆలోచనను బహిరంగంగా ఆహ్వానించారు. సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉన్న ప్రతి యువకుడికీ రాజ్యాంగం, సమాజంలో మార్పులు, ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే చైతన్యం ఉన్న 21 ఏళ్ల యువతకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఇప్పటికే పలు అభివృద్ధి చెందిన దేశాలు 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తున్న విషయాన్ని కూడా నేతలు గుర్తుచేస్తున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారం కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లోనూ వేడి పుట్టిస్తోంది. కేంద్రంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో భాగంగా, త్వరలోనే 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా దీనిపై చర్చించి ఒక ఉమ్మడి నిర్ణయానికి వచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.79 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మనం, రాజ్యాంగపరంగా 21 ఏళ్లకు చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదనే ప్రశ్నకు ఇప్పుడు బలం చేకూరుతోంది. అయితే, కేవలం డిజిటల్ చైతన్యం సరిపోతుందా లేదా రాజకీయ పరిణతి అనుభవంతోనే వస్తుందా అనే కోణంలో రాజ్యాంగ నిపుణులు, పార్లమెంటేరియన్లు ఈ అంశాన్ని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటారో వేచి చూడాలి. ఏది ఏమైనా, 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు వయోపరిమితిని తగ్గించాలనే ఈ డిమాండ్ రాబోయే రోజుల్లో భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## మెట్రోపై అప్ డేట్...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టు కేంద్ర కేబినెట్ అనుమతుల కోసం సిద్ధమవుతుండగా.. రెండు నెలల్లోగా తొలిదశ స్వాధీన ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎఖీఈఅ రుణం నిలిచిపోవడంతో, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ వంటి ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రూ.13,527 కోట్ల రుణ సమీకరణకు హెచ్‌ఎంఆర్ కసరత్తు చేపట్టింది. నిర్ణయించిన గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. కాగా, కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ పలు మార్గాల్లో మెట్రోను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే.హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ అనుమతుల ప్రక్రియ వేగవంతమైంది. రానున్న రెండు నెలల్లో ఈ అంశాన్ని కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి స్పష్టం చేసింది. అయితే, అప్పటిలోగా మెట్రో తొలిదశ స్వాధీన ప్రక్రియను పూర్తి చేయాలని తేల్చిచెప్పింది. ఢిల్లీలో గత వారం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ ఎండీ సమావేశమయ్యారు. తొలిదశ స్వాధీనంలో జాప్యం, రెండోదశ అనుమతుల్లో ఆలస్యం వల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను రాష్ట్ర అధికారులు ఈ భేటీలో వివరించారు. తొలిదశతో రెండోదశను ముడిపెట్టవద్దని కోరినప్పటికీ, రెండు దశల అనుసంధానానికి స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా తెలిపారు.తొలిదశ స్వాధీన ప్రక్రియ మే నెలాఖరు నాటికే ముగియాల్సి ఉన్నప్పటికీ, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందవలసిన రూ.13,527 కోట్ల రుణ మంజూరు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో జాప్యం జరుగుతోందని అధికారులు తెలిపారు. కేంద్రం నుంచి ఎన్వోసీ రాకపోవడంతో ఈ నిధులు విడుదల కాలేదన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఢిల్లీ పర్యటనలు, కేంద్ర మంత్రులతో చర్చల అనంతరం తొలిదశ విలువ నిర్ధారణకు, నూతన రుణాల సేకరణకు ఎస్‌బీఐ క్యాప్స్‌ను కన్సల్టెంట్‌గా నియమించాలని నిర్ణయించారు. అయితే, ఆ తర్వాత నెలన్నర రోజులుగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అధికారులు కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. రెండు నెలల్లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే నూతన రుణ సమీకరణ కీలకం కానుంది. ఎఖీఈఅ తప్పుకున్నట్లు కేంద్రం సంకేతాలు ఇవ్వడంతో జైకా తరహాలోనే 3.5 శాతం వడ్డీ రేటుకు కొత్తగా ాఃఎ, ఎఅఎఅఎ వంటి ప్రముఖ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రుణం సమకూర్చుకునే మార్గాలపై హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ కసరత్తు ప్రారంభించింది. రుణమిచ్చే సంస్థల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏజెన్సీని నియమించే ఆలోచనలో ఉంది. గతంలో ఎఖీఈఅతో ఒప్పందానికి ఆరు నెలలకు పైగా సమయం పట్టగా.. ఇప్పుడు కేవలం రెండు నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయడం క్లిష్టతరమని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇదే అంశంపై హైదరాబాద్‌లో మంగళవారం జరగాల్సిన కీలక బోర్డు సమావేశం వివిధ కారణాలతో వాయిదా పడింది.కాగా, ప్రస్తుతం ఎల్బీనగర్- మియాపూర్, నాగోల్- రాయదుర్గం, ఎంజీబీఎస్- పరేడ్ గ్రౌండ్స్ మధ్య మూడు మార్గాల్లో మెట్రో పరుగులు పెడుతుండగా.. కొత్తగా ఎంజీబీఎస్-చంద్రాయన్ గుట్ట, శంషాబాద్, ఎల్బీనగర్- హయత్ నగర్, సికింద్రాబాద్-మేడ్చల్ వరకు మెట్రో ప్రతిపాదనలు ఉన్నాయి.

## వరుదు కల్యాణికి మొండి చేయేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ స్థానం ఖాళీ కావడం, దాని చుట్టూ ఇప్పుడు వైసీపీ అంతర్గత రాజకీయాల్లో నడుస్తున్న డ్రామాలు చూస్తుంటే సామాన్య కార్యకర్తలకు ఇదేం మాస్టర్ ప్లాన్ సామీ అని తలపట్టుకోవడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. మండలి వైస్ చైర్‌పర్సన్ జకియా ఖానమ్ పదవీకాలం ముగిసిపోయింది. ప్రస్తుతం మండలిలో వైసీపీకి ఇంకా సంఖ్యాబలం ఉంది కాబట్టి, ఆ ఉపసభాపతి పీఠం ఆ పార్టీకే దక్కనుంది. సరిగ్గా ఇక్కడే జగన్ మోహన్ రెడ్డి మార్క్ అన్ ప్రిడిక్టబుల్ వ్యూహం మళ్లీ రచ్చకెక్కింది.సాధారణ పొలిటికల్ లాజిక్ ప్రకారం ఆలోచిస్తే.. ప్రస్తుతం పార్టీ ఘోర పరాజయం తర్వాత కోలుకోవడానికి కూటమికి బదులిచ్చే సామాజిక సమీకరణాలు వాడాలి. పోయిన స్థానం ముస్లిం మైనారిటీది కాబట్టి మళ్లీ అదే వర్గానికి ఇస్తే ఆ సామాజిక వర్గానికి మంచి సంకేతం వెళ్తుంది. లేదా, కూటమిని డిఫెండ్ చేయడానికి కాపులకో, లేదంటే గట్టిగా వాయిస్ వినిపించే బిసి వర్గానికి చెందిన వరుదు కల్యాణి లాంటి నాయకురాలికో ఆ అవకాశం ఇవ్వాలి. పొద్దున లేస్తే మైకుల ముందు నిలబడి, కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ పార్టీ జెండా మోస్తున్న వరుదు కల్యాణి లాంటి వారికి ఇస్తే క్యాడర్‌లో కూడా ఒక రకమైన జోష్ వస్తుంది. లేదంటే తమ పక్కా ఓటు బ్యాంక్ అయిన దళితులకో, రెడ్డి సామాజిక వర్గానికో ఇచ్చి సంతృప్తి పరచవచ్చు.కానీ, వైఎస్ జగన్ ఆలోచనలు వేరే స్థాయిలో ఉంటాయి కదా! రాజకీయంలో లాజిక్కులు వెతికేవారికి ఆయన ఎప్పుడూ షాక్‌లే ఇస్తారు. ఏ రాజకీయ లెక్కలకూ అందకుండా, ఈ కీలక పదవిని కమ్మ సామాజిక వర్గానికి చెందిన మాధవరావుకు అప్పగించాలని డిసైడ్ అయ్యారట. టీవీ డిబేట్లలోనో, బయటో పార్టీ కోసం గట్టిగా మాట్లాడలేని, రేపు పొద్దున పార్టీలో ఉంటారో లేదో కూడా గ్యారంటీ లేని నేతకు ఈ చాన్స్ ఇవ్వడం చూసి వైసీపీ సొంత నేతలే జుట్టు పీక్కుంటున్నారు. మాట్లాడేవారికి పదవులు ఉండవు.. పదవులు వచ్చేవారు మాట్లాడరు అనే కొత్త సూత్రాన్ని జగన్ ఇక్కడ అమలు చేస్తున్నారని పార్టీ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.మైకుల ముందు నిలబడి గొంతు చించుకునే వరుదు కల్యాణి లాంటి నేతలకు కేవలం ప్రెస్ మీట్లకే పరిమితం చేసి, ఏమాత్రం సౌండ్ చేయని నేతలకు పీఠాలు అప్పగించే ఈ జగన్ మార్క్ సర్‌ప్రైజ్ రాజకీయం చూసి ప్రత్యర్థులు నవ్వుకుంటుంటే, సొంత కార్యకర్తలు మాత్రం ఏందో ఈ ఆపరేషన్.. మనకెందుకీ సిట్యుయేషన్ అని నిట్టూరుస్తున్నారు. ప్రజాక్షేత్రంలో ఎలాగూ షాక్‌లు తింటున్నాం, కనీసం పదవుల పంపిణీలోనైనా కాస్త బుర్ర ఉపయోగిస్తే బాగుండు అని వైసీపీ శ్రేణులు ఆవేదన చెందుతున్నా.. జగన్ రూటే వేరు అని మరోసారి నిరూపితమైంది. ఈ మొత్తం వ్యవహారంలో వరుదు కల్యాణికి ఎందుకు ఇవ్వడం లేదంటే.. ఆమె ఇప్పటికే బాగా మాట్లాడుతూ పేరు తెచ్చుకున్నారు.ఈ పదవి ఇస్తే ఇంకా ఫోకస్ అవుతారు. జగన్మోహన్ రెడ్డికి అది ఇష్టం ఉండదు.

## మండల విద్యాధికారి భర్త మృతి

-ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

-ఎంఈఓ ఇందు ప్రియను ఓదార్చిన పిఆర్టియు ప్రతినిధులు



**తాండూరు జులై 30 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండల విద్యాధికారి ఇందుప్రియ భర్త మధు అకాల మరణంతో పలువురు ఉపాధ్యాయులు వారి నివాసానికి వెళ్లి పార్థిహ దేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం తాండూర్ మండల విద్యాధికారి ఇందుప్రియ ను కలిసిన పిఆర్టియు ప్రతినిధుల బృందం, పలువురు ఉపాధ్యాయులు ఆమెను ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాండూరు మండల విద్యాధికారి ఇందు ప్రియా భర్త మధు అకాల మరణం (పరమపదించిన) వార్త మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని గుర్తు చేశారు. మృతి చెందిన మధు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే ఎంఈఓ కుటుంబానికి దేవుడు మరింత ధైర్యాన్ని ఇచ్చి కుటుంబ సభ్యులందరికీ మనోధైర్యాన్ని ప్రసాదించాలని పరమేశ్వరుడిని వేడుకుంటున్నామన్నారు. ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మధు కు ఘన నివాళులు అర్పిస్తున్నామని పి ఆర్ టి యు తాండూరు శాఖ తరపున ప్రగాడ సంతాపం తెలియజేశారు. మండల విద్యాధికారిని ఓదార్చిన వారిలో. విశ్రాంత మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్,నాగప్ప,రామ్ నర్సింహరెడ్డి, జైపాల్ రెడ్డి,బాబ్య నాయక్,వినోద్, పురుషోత్తం రెడ్డి,నర్సిరెడ్డి,జే శ్రీనివాస్, మనోహర్,తదితరులు ఉన్నారు.

## నకిలీ డిఏపిని విగ్రహిస్తే కఠిన చర్యలు తప్పవు




**యాలాల్ జూలై 30 ప్రజా జ్యోతి** యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో నకిలీ ఙూూ ని విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు యాలాల్ మండల వ్యవసాయ అధికారిని శ్వేతా రాణి మరియు యాలాల పోలీస్ సంయుక్తంగా గురువారం దాడులు నిర్వహించి అక్రమంగా రాచూరి ఆశన్నా, శంకిరి బిచ్చప్ప ఇండ్లలో నిల్వ ఉంచినటువంటి నకిలీ ఙూూ బస్తాలు సుమారు 43 నీ స్వాధీనపరచుకొన్నారు యాలాల మండల ాూూ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు యాలాల పోలీసులు తెలిపారు. ఇట్టి డి ఏ పి ని పోల రాజు తండ్రి నరసింహులు పెద్దెములకు చెందిన వ్యక్తికి అమ్మినట్లు తెలిసినదన్నారు కావున రైతులు ఎవరు కూడా నకిలీ డి ఐ పి ని కొనుగోలు చేయరాదన్నారు. ఎవరైనా నకిలీ డిపి ని గుర్తిస్తే సమాచారం పోలీసులకు గాని అగ్రికల్చర్ ఆఫీసర్ గానీ తెలుపాలన్నారు.

## తాండూరు పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

-24 వ వార్డు మంచినీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం

-ప్రజలకు మంచినీటి సమస్య రానివ్వం

-మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి





**తాండూరు జులై 30 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణాన్ని (మున్సిపాలిటీ)ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం రోజు 24వ వార్డులో కౌన్సిలర్ బాలకృష్ణారెడ్డి సమక్షంలో వార్డ్ ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను నూతన బోర్‌వెల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించామని మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్రెడ్డి చెప్పారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించా మని చెప్పారు. అన్ని వార్డుల ప్రజలకు స్వచ్ఛమైన మంచిరెడ్డిని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు.అలాగే ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పలు వార్డులకు చెందిన కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల బుట్టలకు ఫుల్ డిమాండ్

**హైదరాబాద్ :** బోనాల ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధమైన పండు గలలో ఒకటి. ఈ పండుగలో అమ్మవారికి బోనం సమర్పించడం ఎంతో ముఖ్యమైన ఘట్టం. అయితే, ఈ ఉత్సవాల్లో తొట్టెల సమర్పణ కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యతను కలిగి ఉంది. భక్తులు తమ మొక్కులు నెరవేరాల ని, కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యం కోసం అమ్మవా రికి తొట్టెలను సమర్పిస్తారు. ఈ సందర్భంగా, భక్తుల అభిరు చి మరియు మొక్కుల ప్రకారం, తొట్టెల పరిమాణం మారు తుంది. కొందరు చిన్న తొట్టెలను సమర్పిస్తుంటే, మరికొందరు భారీ, ప్రత్యేకంగా తయారు చేసిన తొట్టెలను సమర్పించడం బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఈ తొట్టెల తయారీకి సంబంధించిన కళ, కార్వాన్, పురానాపూల్ ప్రాం తాల్లోని కొన్ని కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా మారిం ది. తాత ముత్తాతల కాలం నుంచి వస్తున్న ఈ

## రాంపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన పాలక మండలి ఏర్పాటు

**తలకొండపల్లి,జూలై 30 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ప్రభుత్వం నూతన పాలక మండలిని ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.దేవస్థాన అభివృద్ధి,భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ఈ నియామకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా మరొకసారి జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డిని నియమించారు.అలాగే నూతన డైరెక్టర్‌గా కాకి జయమ్మ,కటికెల జంగయ్య,మధు ప్రవీణ్ రెడ్డి,సంపంగి బలరాజ్,సప్పిడి రమేష్,దానగల్ల వెంకటయ్యలను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.ఆలయ అభివృద్ధికి,పాలకమండలి ఏర్పాటుకు కృషి చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామస్థులు,భక్తుల తరపున నూతన పాలకమండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా నియమితులైన చైర్మన్,డైరెక్టర్లు త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.ఆలయ ఆదాయాన్ని సద్వినియోగం చేసి అభివృద్ధి పనులు చేపడుతామని,భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి: బిఎల్‌ఓలతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమీక్ష

మిగిలింది కేవలం 5 రోజులే -- బకాయి వేతనాల విడుదలకు అధికారులకు ఆదేశాలు



కంటోన్మెంట్‌లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బిఎల్‌ఓలతో సమీక్ష నిర్వహించి, వారి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, జూలై 30.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పూర్తి చేయడానికి ఇంకా కేవలం ఐదు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉండటంతో, బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పనులను మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. గురువారం తన కార్యాలయంలో కంటోన్మెంట్ పరిధిలోని బిఎల్‌ఓలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో బిఎల్‌ఓలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లపై ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆరా తీశారు. నిర్దేశిత గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు అనుసరించాల్సిన విధానాలు, ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించే మార్గాలపై వారికి సూచనలు చేశారు. ప్రతి అర్హ ఓటరికి సేవలు అందేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కోరారు.బిఎల్‌ఓలకు చెల్లించాల్సిన బకాయి వేతనాల అంశాన్ని కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. సమావేశం జరుగుతుండగానే కంటోన్మెంట్ బోర్డు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వేతనాల విడుదలకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బందికి సమయానికి వేతనాలు అందితేనే వారు మరింత బాధ్యతాయుతంగా, ఉత్సాహంగా విధులు నిర్వర్తించగలరని అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో బిఎల్‌ఓలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాంపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన పాలక మండలి ఏర్పాటు

**తలకొండపల్లి,జూలై 30 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ప్రభుత్వం నూతన పాలక మండలిని ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.దేవస్థాన అభివృద్ధి,భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ఈ నియామకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా మరొకసారి జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డిని నియమించారు.అలాగే నూతన డైరెక్టర్‌గా కాకి జయమ్మ,కటికెల జంగయ్య,మధు ప్రవీణ్ రెడ్డి,సంపంగి బలరాజ్,సప్పిడి రమేష్,దానగల్ల వెంకటయ్యలను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.ఆలయ అభివృద్ధికి,పాలకమండలి ఏర్పాటుకు కృషి చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామస్థులు,భక్తుల తరపున నూతన పాలకమండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా నియమితులైన చైర్మన్,డైరెక్టర్లు త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.ఆలయ ఆదాయాన్ని సద్వినియోగం చేసి అభివృద్ధి పనులు చేపడుతామని,భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

కరెంటు స్తంభాలకు దూరంగా ఉండండి

మీభద్రత- మాబాధ్యత

ఎస్ఐ విఠల్



**బషీరాబాద్, జులై 30 (ప్రజా జ్యోతి):** మండల ప్రజలు కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని బషీరాబాద్ ఎస్ఐ విఠల్ సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగల వద్దకు వెళ్లవద్దని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఉరుములు మెరుపులు కురిసే అవకాశం ఉంది కాబట్టి చెట్ల కిందికి వెళ్ళవద్దని సూచించారు. అత్యవసరమైతేనే తప్ప వాహనాలు ప్రయాణాలు చేయవద్దు. అదేవిధంగా వాగులు, చెరువులు, కాలువలు మరియు లోతట్టు ప్రాంతాలకు అనవసరంగా వెళ్లరాదని తెలిపారు. వర్షాకాల సమయంలో వరద నీటిని దాటే ప్రయత్నం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కొరకు100 పోలీస్, 108 ఎమర్జెన్సీ అంబులెన్స్, 1077 డిస్టర్ మేనేజ్మెంట్, 112 ఎమర్జెన్సీ నెంబర్,అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్ఐ విఠల్ కోరారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి తమ కుటుంబ సభ్యుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.